


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 20 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 175

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ ద్వాదశ రా.10.43, పుబ్బ మ.2.25 వర్జ్యం రా.10.26 నుంచి 12.12 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.25 వరకు

## వచ్చే ఐదేళ్లలో
# ప్రపంచ శక్తిగా భారత్

- ఉగ్రవాదులను పెంచి పంపించే పాక్‌ని ఢీకొనాలి
- ప్రస్తుత తరుణంలో బలమైన, స్థిర ప్రభుత్వం అవసరం
- ఎన్నో దేశాలకు భారత్ నుంచే ఆయుధాల సరఫరా
- పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం నాది
- ప్రజలు తిరస్కరిస్తున్నా పదే పదే వస్తున్న వారిని ఏంచేయాలి
- రాహుల్, అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని మోడీ విసుర్లు
- మధ్యప్రదేశ్‌లో సుడిగాలి పర్యటన చేస్తున్న ప్రధాని


6లో

ప్రస్తుతం కొనసాగుతోన్న లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచ శక్తిగా మారుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ) పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృూష్టిలో పెట్టుకుంటే బలమైన, స్థిర ప్రభుత్వం అవసరమని ఉద్ఘాటించారు. మధ్యప్రదేశ్‌లోని దమోహ్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, దేశ రక్షణ వ్యవస్థను బలహీనపరిచిందని ఆరోపించారు. రక్షణ రంగంలో దేశం స్వావలంబన కోసం భాజపా ప్రభుత్వం కృూషి చేస్తోంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను భారత్ సరఫరా చేస్తోంది. ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణలు ఎగుమతి చేస్తోంది అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన ఆయన.. ఉగ్రవాదులను సరఫరా చేసే పొరుగుదేశం, నేడు పిండి కోసం పాట్లు పడుతోందని విమర్శించారు.

## ముగిసిన తొలి విడత
# ఎన్నికల సమరం


- దాదాపు 60% పోలింగ్ నమోదు
- 21 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు
- అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్, భాజపా వర్గాల మధ్య హింస
- ఛత్తీస్‌గఢ్‌లో గ్రనేడ్ దాడి - సీఆర్‌పీఎఫ్ జవాన్ మృతి
- ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్న కొత్తగా ఓటు హక్కు పొందిన యువత

సార్వత్రిక ఎన్నికల సమరంలో తొలి విడత పోలింగ్ శుక్రవారం ముగిసింది. పలుచోట్ల స్వల్ప హింసాత్మక ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం 5గంటల వరకు 59.7% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.



6లో

## భారీ లాభాల్లో ముగిసిన మార్కెట్లు



- 599 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 151 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3.16 శాతం లాభపడ్డ బజాజ్ ఫైనాన్స్ షేరు విలువ

వివరాలు-5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బాబుకు ఓటేస్తే
# పథకాలన్నీ రద్దు

- ప్యాకేజీ స్టార్‌కు పెళ్లిళ్లే కాదు.. నియోజకవర్గాలు కూడా నాలుగు
- మేమంతా సిద్ధం బస్సు యాత్ర 18వ రోజు సభలో జగన్


వివరాలు-3లో

వైఎస్సార్‌సీపీకీ ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు.

## పీసీసీ చీఫ్ షర్మిలకు ఎన్నికల
## సంఘం నోటీసులు


2లో

- వివేకా హత్య ప్రస్తావించారని, వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులు
- షర్మిలపై ఫిర్యాదు చేసిన మల్లాది విష్ణు, అవినాశ్ రెడ్డి, దస్తగిరి
- కోడ్ ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలన్న ఎన్నికల సంఘం

## తెలంగాణను దోపిడీ చేసిన
# మోడీ, ఫాంహౌస్ కేడీ

- దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం
- మహబూబాబాద్‌లో కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫామ్ హౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.


వివరాలు-6లో

## అంతా ఇంతే!




సారు మనకు ఇక నిరంతర కరెంటు ఇస్తారేమో

# ఏపిలో ప్రధాని ప్రచారం

- నాలుగు సభలకు హాజరుకు అవకాశం
- అనకాపల్లి, రాజమండ్రి, కడపలలో భారీ సభలు
- ఉమ్మడి సభలకు చంద్రబాబు - పవన్ కల్యాణ్
- ఇప్పటికే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వరుసగా రోడ్ షోలు



3లో

ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ముఖ్యంగా భారీ సభలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పటికే అధికార వైసీపీ బస్సు యాత్ర పేరిట ప్రజల్లోకి వెళ్తున్నారు. రోజుకు రెండేసి నియోజకవర్గాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటిస్తున్నారు. తాజాగా కూటమి ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరుకానున్నారు.

## పాలించమని అధికారమిస్తే
# వ్యవస్థలన్నీ నాశనం

- అధికారముందనే అహంకారంతో జగన్ దోపిడీ, విధ్వంసం
- ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ప్రాణాలతో ఆటలు
- కూటమి ప్రభుత్వం రాగానే సర్పంచులకు విధులు...నిధులు
- ఆలూరు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

ఏపీ చరిత్ర, ప్రజల భవిష్యత్ మార్చే ఎన్నికలివి. నా ప్రాణ సమానమైన కార్యకర్తలు కసిగా పనిచేయాలి.దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సైకో రెడ్డి రాష్ట్రం నుంచి మీ ఓటుతో తరిమికొట్టండి. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. సాధారణ కార్యకర్త వీరభద్ర గౌడ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. ఒక ఎంపీటీసీని ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాం.


3లో



# పీసీసీ చీఫ్ షర్మిలకు ఎన్నికల సంఘం నోటీసులు

- వివేకా హత్య ప్రస్తావించారని, వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులు
- షర్మిలపై ఫిర్యాదు చేసిన మల్లాది విష్ణు, అవినాశ్ రెడ్డి, దస్తగిరి
- కోడ్ ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలన్న ఎన్నికల సంఘం
- 48 గంటల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఏపీలో మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తాజాగా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ఎన్నికల సంఘం నేడు నోటీసులు జారీ చేసింది. షర్మిల తన ప్రచారంలో వివేకా హత్యపై ప్రస్తావించారని, వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈసీకి ఫిర్యాదులు అందాయి. షర్మిలపై వైసీపీ నేతలు మల్లాది విష్ణు, అవినాశ్ రెడ్డి, వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం... షర్మిలకు నోటీసులు పంపింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో స్పష్టం చేసింది. 48 గంటల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని ఈసీ హెచ్చరించింది.

## ప్రత్యర్థుల గుండెలు బేజారు

# ఎన్డీయే కూటమి హుషారు

- కేశినేని శివనాథ్ నామినేషన్ ఘట్టం
- విజయోత్సవాన్ని తలపించిన కేశినేని శివనాథ్ నామినేషన్ ర్యాలీ
- సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో నామినేషన్ దాఖలు చేసిన శివనాథ్
- ర్యాలీలో పాల్గొన్న కేశినేని శివనాథ్ కుటుంబ సభ్యులు
- ర్యాలీలో పాల్గొన్న గద్దె...సబ్ కలెక్టర్ ఆఫీస్‌కు వచ్చిన తంగిరాల సౌమ్య
- ప్రచార రథంపై తన మాటలతో ఆకట్టుకున్న నాగుల్ మీరా
- బుద్దా వెంకన్న డ్రైవింగ్‌లో బుల్లెట్ ఎక్కి సందడి చేసిన శివనాథ్
- ఎన్టీఆర్ విగ్రహానికి, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన శివనాథ్
- ఎన్టీఆర్ జిల్లా నుంచి వేలాదిగా తరలి వచ్చిన తెలుగు తమ్ముళ్లు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల్లో విజయవాడ నగరవీధుల్లో పండుగ వాతావరణం కనిపించింది. అదే బిజెపి జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ నామినేషన్ కార్యక్రమం కనకదుర్గమ్మ కొండ కింద నుంచి బందరు రోడ్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జనసందోహం ఒకే మాట...ఒకే బాటగా ఎండను సైతం లెక్క చేయకుండా నడిచింది. విజయవాడనగర వీధులు ఎన్డీయే కూటమిలోని మూడు రంగుల జెండాలతో రెపరెపలాడాయి. ఓర్పుతో...ఓర్చుకొని...ఓర్చుకొని కట్టలు తెంచుకున్న ఆవేశం...ఉత్సాహంగా మారి ఓ ప్రవాహంగా పొంగి కేశినేని శివనాథ్ నామినేషన్ ర్యాలీ జనసంద్రాన్ని తలపించింది.విజయో త్సవాన్ని తలపించిన ఈ ర్యాలీ తెలుగుదేశం కార్యకర్తల్లోనే కాదు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల్లో ఎనలేని ఉత్సాహాన్ని, ప్రత్యర్థుల గుండెల్లో బేజారును కలిగించిందని చెప్పాలి. శుక్రవారం ఉదయం విజయవాడ టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ నామినేషన్ దాఖలు ఒక ప్రభంజనంలా సాగింది. విజయోత్సవ ర్యాలీని తలపించింది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆశీస్సులు అందుకోని..వేలాదిమంది ప్రజల ఆదరాభిమానాలతో, నినాదాల హోరుతో, జయ జయ ధ్వానాల మధ్య బందరు రోడ్డులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కేశినేని శివనాథ్ నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ప్రపోజ్ చేయగా కేశినేని శివనాథ్ నామినేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు.

గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ విజయవాడ పార్లమెంట్ కార్యాయలంలో శుక్రవారం ఉదయం కేశినేని శివనాథ్ కుటుంబ సభ్యులు...నామినేషన్ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ పెద్దల ఆశీర్వచనాలు శివనాథ్ అందుకున్నారు. అనంతరం బెంజి సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి కనకదర్గమ్మ దర్శనం చేసుకున్నారు. అలాగే కొండ కింద వున్న హజ్రత్ సయ్యద్ షాహ్ ఖాదిరి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత వినాయకుడి గుడిలో పూజలు నిర్వహించి ప్రచార రథం ఎక్కారు..ప్రచార రథం ఎక్కటానికి ముందు ఎన్టీఆర్ జిల్లా మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి ఆధ్వర్యంలో తెలుగు మహిళ సంఘం నాయకులు వరుసుగా నిలబడి మంగళ హారతులిచ్చి...విజయతిలకం దిద్దారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుల్లెట్ బండి నడపగా, దానిపై శివనాథ్ కూర్చొని కండువా గాల్లో ఊపుతూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఎన్డీయే నాయకులు ప్రతి సెంటర్ లో గజమాలతో శివనాథ్ కి స్వాగతం పలికారు. వినాయకుడి గుడి దగ్గర ప్రచార రథం ఎక్కిన శివనాథ్ ప్రజలకు అభివాదం చేస్తూ భారీ జనసందోహం మధ్య కదిలింది. ప్రచార రథంపై శివనాథ్ తో పాటు జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, తూర్పు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాబిరామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న,ఎమ్.ఎస్. బేగ్ బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్..జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు వుండి కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపారు. కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ దగ్గరకి ర్యాలీ వచ్చిన సమయంలో ఫ్లైఓవర్ పై నుంచి ప్రచార రథం పైకి పూల వర్షం కురిపించారు. అలాగే రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ఆధ్వర్యంలో శివనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ మస్లిం మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించి..ఆశీస్సులు అందించారు. ఈ ర్యాలీలో ఆటో కార్మికులు, అసంఘటిత శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. అలాగే ఎపి ఎమ్మార్పిఎస్ నేతలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని శివనాథ్ కు మద్దతు అందించారు. తమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురువున్న అంబేద్కర్ విగ్రహానికి సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం ఆధ్వర్యంలో శివనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అప్పికట్ల జవాహర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫాదర్స్ తో ప్రార్థనలు జరిపించి జపమాల బహుకరించారు. సమయ బావం కావటంతో పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రచార రథం దిగి...కారులో సబ్ కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లిఅక్కడ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ను కలువుకుని .నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసి వచ్చే సమయంలో నందిగామ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య శివనాథ్ ను కలిసి అభినందనలు తెలియజేశారు.

***జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యం : కేశినేని శివనాథ్***

ఎన్టీఆర్ జిల్లాలో సగటు సామాన్యుల జీవన ప్రమాణాలు పెంచేవిధంగా కృషి చేస్తానని కేశినేని శివనాథ్ అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడతానని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాలో ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించి కానుకగా అందిస్తానని తెలియజేశారు. ఈ ప్రయాణంలో అండగా నిలబడిన కార్యకర్తలకు ఎప్పుడు తోడుగా వుంటానని చెప్పారు.

ఏడు నియోజవర్గాలనుంచి వచ్చిన ఎన్డీయే నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నామినేషన్ ర్యాలీ బ్రహ్మాండంగా సాగిందని..ఈ ర్యాలీ చూసి ప్రత్యర్థుల గుండెల్లో వణుకు మొదలైందని...వైసిపి పై ఎంత వ్యతిరేక వుందో ర్యాలీకి వచ్చిన ప్రజానీకాన్ని చూస్తే అర్థమైవుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎన్డీయే కూటమి రాబోతుందన్నారు.

రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధిని చంద్రబాబు నాయకత్వంలో...మోదీ సహకారంతో గాడిన పెడతామని చెప్పారు. రాష్ట్రంలో చాలా సమస్యలు వున్నాయి..వాటిని పరిష్కరించటంతోపాటు యువతకి ఉద్యోగాలు, అమరావతి రాజధాని , పోలవరం నిర్మాణం త్వరిగతిన చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అలాగే త్వరలో లోకల్ మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ఇత్తడి చార్లెస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కరీముల్లా, చెన్నుపాటి శ్రీను, కాకు మల్లిఖార్జున యాదవ్, వెనిగళ్ల రాము, తిరువూరు నియోజవకర్గ టిడిపి నాయకులు శావల దేవదత్తు, బిసి నాయకురాలు నూకాలమ్మ, జనసేన పార్టీ సెంట్రల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ వంశీలతోపాటు ఏడు నియోజకవర్గాల బిజెపి, టిడిపి, జనసేన పార్టీ ఇన్ చార్జులు, మండలాధ్యక్షులు, గ్రామ సర్పంచులు, మహిళనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన చంద్రన్న అభివృద్ధి, సంక్షేమ విజనరీ పుస్తకావిష్కరణ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని, పార్టీ సీనియర్ నేత, పోలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్ధన్ రూపొందించిన మన చంద్రన్న'అభివృద్ధి, సంక్షేమ విజనరీ పుస్తకాన్ని శుక్రవారం చంద్రబాబు నాయుడు తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకం ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1995'2004 మధ్య చంద్రబాబు నాయుడు 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా, 2014-19 మధ్య నవ్యాంధ్రప్రదేశ్‌కు 5 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన మొత్తం 14 సంవత్సరాలలో వివిధ రంగాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఆయా రంగాల వారీగా అందించారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా 2004-14, 2019-2024 మధ్య మొత్తం 15 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రజా పోరాటాలు, ఉద్యమాలను సైతం ఈ పుస్తకంలో ప్రస్తావించారు. 2004లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేపట్టి విస్తృత సామాజిక, సేవా కార్యక్రమాలను సైతం క్లుప్తంగా పొందుపరిచారు. చంద్రబాబు నాయుడు పేరు చెబితే ఏదెనా పథకం గుర్తుకొస్తుందా? అని చౌకబారుగా విమర్శిస్తున్న వారికి చంద్రబాబు నాయుడు ఏం చేశారో తెలియ చెప్పేందుకు ఒక దార్శనికుడెన పాలకుడు అధికారంలో ఉంటే ప్రజలకు జరిగే మేలు ఏమిటో మరోసారి గుర్తు చేసేందుకే మన చంద్రన్న'అభివృద్ధి, సంక్షేమ విజనరీ పుస్తకాన్ని తేవడం జరిగిందని పుస్తక రచయిత టి.డి.జనార్ధన్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు ఏ విధంగా చరిత్రగతిని మార్చాయో అందరూ తెలుసుకోవాలని, ఆయా రంగాలలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపిన వైనాన్ని, జాతీయ స్థాయిలో సాధించిన విజయాల్ని, సామాజిక న్యాయం చేయడానికి రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ని, లోక్‌సభ స్పీకర్‌గా జీయంసి బాలయోగిని, శాసనసభ స్పీకర్‌గా ప్రతిభా భారతిని ఎంపిక చేసిన ఖ్యాతి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని టి.డి. జనార్ధన్ పేర్కొన్నారు. మన చంద్రన్న'అభివృద్ధి, సంక్షేమ విజనరీ పుస్తకాన్ని ఆవిష్కరించిన నారా చంద్రబాబునాయుడు రచయిత టి.డి. జనార్ధన్‌ను అభినందించారు. విమర్శకుల నోటికి తాళం వేసేలా పుస్తకంలోని అంశాలు ఉన్నాయన్నారు. ఈ పుస్తక రూపకల్పనలో పాలు పంచుకున్న కాసరనేని రఘురామ్, విక్రమ్ పూల, విజయభాస్కర్, డిజైనర్ కె.శ్రీనివాస్, ఐకాన్స్ మధుసూదన్ రాజు తదితరులను నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అభినందించారు.

## సిఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరికలు



కాకినాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి రాజవురం నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 18వ రోజు బస్సుయాత్ర ప్రారంభమైంది. గుంటూరు జిల్లా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు ముఖ్య నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాకినాడ జిల్లా ఎస్.టీ. రాజవురం స్టే పాయింట్ వద్ద గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి కండువా వేసి వైయస్సార్సీపీలోకి ఆహ్వానించారు టీడీపీ నుంచి వైయస్సార్సీపీలో మాజీ కార్పొరేటర్ ఎస్.కె.సైదా, మొండి బండ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవ యాదవ్ చేరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విడదల రజిని పాల్గొన్నారు.

***జగన్ సమక్షంలో వైసీపీ లోకి నెల్లూరు నేతలు*** : కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజవురం నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 18వ రోజు బస్సుయాత్ర ప్రారంభమైంది. కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజవురం నైట్ స్టే పాయింట్ వద్ద జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు చేరారు. నెల్లూరు జిల్లా జనసేన, తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కండువా వేసి వైయస్సార్సీపీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నెల్లూరు మండల అధ్యక్షుడు కాటంరెడ్డి జగదీష్ రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మండల మాజీ ఎంపీపీ చేజెర్ల సుబ్బారెడ్డి వున్నారు.

## మద్య నిషేధం చేశాకే మళ్లీ ఓట్లు అడుగుతా అన్నాడు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మరోసారి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం విషయమై జగన్ అబద్ధపు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ఐదేళ్లుగా హామీని అటకెక్కించారంటూ ఫైర్ అయ్యారు. జే-బ్రాండ్ నాసిరకం మద్యానికి పేదల ప్రాణాలు బలిచేశారని విమర్శించారు. తయారీ నుండి అమ్మకం వరకు అంతా అస్మదీయులేనన్న దేవినేని.. నాణ్యమైన కంపెనీలపై నిషేధం అమలు చేశారని ధ్వజమెత్తారు. అంతులేని ధన దాహంతో పేదల జేబులు కొల్లగొట్టి సొంత ఖజానా నింపుకున్నారన్నారు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని జగన్‌పై మండిపడ్డారు. మద్య నిషేధం చేశాకే మళ్లీ ఓట్లు అడుగుతానన్న వైఎస్ జగన్‌కు నేడు ఓటు అడిగే హక్కు ఉందా? అని ప్రశ్నించారు.

## హిందూపురంలో నందమూరి బాలకృష్ణ నామినేషన్ దాఖలు

- భార్య వసుంధరతో కలిసి హిందూపురం ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ వేసిన బాలయ్య
- ఈ నామినేషన్‌కు భారీ సంఖ్యలో తరలి వచ్చిన టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు
- ఇప్పటికే హిందూపురం నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ హిందూపురంలో నామినేషన్ దాఖలు చేశారు. తన భార్య వసుంధరతో కలిసి హిందూపురం ఆర్ఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్కు భారీ సంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు తరలిరావడం జరిగింది. కాగా, బాలయ్య ఇప్పటికే హిందూపురం నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఇక నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చడంతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులను నిర్మించినట్లు పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం తొలగించినా హిందూపురంలో రోజుకి 400 మందికి భోజనాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

# చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేసిన భువనేశ్వరి

- కుప్పంలో నామినేష్‌న్ దాఖలు చేసిన నారా భువనేశ్వరీ
- కుప్పం రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ)కి నామినేషన్ పత్రాల అందజేత
- అంతకు ముందు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలసి భారీ ర్యాలీగా ఆర్ఓ కార్యాలానికి భువనేశ్వరి



కుప్పం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు -2024 , లోక్‌సభ ఎన్నికలు -2024లకు సంబంధించిన కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు, ప్రముఖులు నామినేషన్లు వేయగా తాజాగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నామినేషన్ కుప్పం నియోజకవర్గంలో దాఖలైంది. ఆయన తరవున సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి నామినేషన్ పత్రాలను ఆమె సమర్పించారు. నామినేషన్‌కు ముందు భువనేశ్వరి సారథ్యంలో భారీ ర్యాలీ జరిగింది. పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు. రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని, ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేయాలని ర్యాలీలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి నారా భువనేశ్వరి అన్నారు. అందరం కలిసి ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పెట్టుబడులు వచ్చాయని, చాలా మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని భువనేశ్వరి అన్నారు. నేడు రాష్ట్రంలోకి పెట్టుబడులు రావడంలేదని, పైగా ఉన్నవి తరలి వెళ్తున్నాయని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను వేధించారని అన్నారు.

***రాజమండ్రిలో పురందేశ్వరి నామినేషన్ దాఖలు***

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో మంత్రి బుగ్గన భారీ రోడ్ షో



- ప్యాపిలి పట్టణంలో మంత్రి బుగ్గన సమక్షంలో భారీగా చేరికలు
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న 500 కుటుంబాలు
- గుత్తిలో వివాహ వేడుకకు హాజరైన ఆర్థిక మంత్రి
- ప్యాపిలిలో కమతం భాస్కర్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరు

ప్యాపిలి, నంద్యాల జిల్లా సూర్య బ్యూరో ప్రతినిధి : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పినట్లే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు వెల్లువెత్తాయి. ప్యాపిలి పట్టణంలోని 500 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ప్యాపిలి, కలచట్ల, ఎస్.రంగాపురం, నల్లబల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆర్థిక మంత్రి బుగ్గన ఆహ్వానించారు. మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి పార్టీలో చేరడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం నింపుతుందని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ప్యాపిలి మండలంలో మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధి గతంలో తమ ప్రాంతంలో మరే నాయకుడు చేయలేదని మంత్రి కృషిని కొనియాడారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధివల్ల ప్యాపిలి స్వరూపమే మారిపోయిందన్నారు. అందుకు కృతజ్ఞతగా మహిళలకు మంత్రి బుగ్గన అభివాదం చేశారు. ప్యాపిలి పట్టణంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నాయకత్వంలో భారీ రోడ్ షో జరిగింది. వందలాది జనం మధ్య పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వందలాది మంది మంత్రి రోడ్ షోకు హాజరై తమ మద్దతు తెలిపారు. అడుగడుగునా పూలమాలలు వేస్తూ మంత్రికి హారతులు పట్టారు. అక్కడి నుంచి మంత్రి శ్రీరామా టాకీస్, నడిమిగేరి. నేసేపేట మీదుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మంత్రికి క్రేన్ సాయంతో గజమాలతో ఘనస్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతూ మంత్రి చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను అందజేస్తూ వారికి ప్యాపిలి ప్రగతిని మంత్రి స్వయంగా వివరించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్యాపిలికి వచ్చిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మంత్రికి విజయ తిలకం దిద్ది హ్యాట్రిక్ విజయం బుగ్గనదేనంటూ పార్టీ శ్రేణులు నినదించాయి. అనంతరం పట్టణంలోని బీసీ కాలనీ హుసేనాపురం వీధుల్లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ జనంతో మమేకమయ్యారు. అనంతరం గుత్తిలో జరిగిన జెరిబండ వారి పెళ్లి వేడుక కార్యక్రమంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ హాజరయ్యారు. మూడు ముళ్లతో ఒక్కటైన నూతన వధూవరులు శివకృష్ణారెడ్డి, గ్రీష్మనందినిలను మంత్రి బుగ్గన ఆశీర్వదించారు.

అనంతరం ప్యాపిలి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమతం భాస్కర్ రెడ్డి గృహ ప్రవేశానికి మంత్రి బుగ్గన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామి రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, మాజీ జడ్పీటిసి దిలీప్ చక్రవర్తి , సింగిల్ విండో అధ్యక్షులుబోరెడ్డి రాము, అడ్వకేట్ నాగభూషణం రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు రామచంద్రరెడ్డి, రాజా మురళీకృష్ణ, చిన్న సుంకయ్య, శ్రీనివాసరెడ్డి , వెంకటేశ్వర రెడ్డి, రజనీ రెడ్డి, గండికోట చిన్న రామాంజనేయులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేప చిక్కింది... ఎమ్మెల్యేగా నెగ్గేస్తా



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలను కలుస్తున్నారు. రైతులు, రైతు కూలీలు, జాలర్లను సైతం కలిసి ఉండి నియోజకవర్గంలో తాను పోటీ చేస్తున్న సందర్భంగా తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా చేపల చెరువుల వద్ద జాలర్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించారు. ఉండిలోని రాజుల కల్యాణ మండపం నందు మతంశెట్టి వారి వివాహ మహోత్సవంలో ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గొల్లలకోడేరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో కిల్లారి వారి వివాహ మహోత్సవానికి కలవపూడి శివ హాజరై నూతన వధూవరులకు శుభాశీస్సులు అందించారు. పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో వెల్లువెత్తిన అభిమానం ఉప్పొంగిన ఉత్సాహం అభివృద్ధి సారథిపై అడుగడుగునా పూల వర్షం జననేత కలవపూడి శివకు జన నీరాజనం పలికారు. పాలకోడేరు గ్రామము లో జరిగిన శివ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన పాలకోడేరు లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాళ్ళ మండలం మోడీ గ్రామంలో మారెమ్మ, మహాలక్ష్మమ్మ, పరశురాముడు జాతర కార్యక్రమం బుధవారం రాత్రి కనులు పండుగ నిర్వహించారు కలవపూడి శివ పాల్గొని అమ్మ వాళ్లకు ప్రత్యేక పూజలు చేశారు. కాళ్ల మండలంలోని ఏలూరుపాడు లో ఉండి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వీధికి ఆటోలో తిరుగుతూఎన్నికల ప్రచారంనిర్వహించారు.

# ఏపిలో ప్రధాని ప్రచారం



● నాలుగు సభలకు హాజరుకు అవకాశం ● అనకాపల్లి, రాజమండ్రి, కడపలలో భారీ సభలు ● ఉమ్మడి సభలకు చంద్రబాబు - పవన్ కల్యాణ్ ● ఇప్పటికే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వరుసగా రోడ్ షోలు

అమరావతి: ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ముఖ్యంగా భారీ సభలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పటికే అధికార వైసీపీ బస్సు యాత్ర పేరిట ప్రజల్లోకి వెళ్తున్నారు. రోజుకు రెండేసి నియోజకవర్గాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటిస్తున్నారు. తాజాగా కూటమి ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరుకానున్నారు. ముఖ్యంగా నాలుగు భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. భారీ సభలకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని నరేంద్రమోదీ హాజరు కానున్నారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా అనకాపల్లిలో భారీ సభ జరగనుంది. తర్వాత రాజమండ్రి, కడప మరొకటి వేదిక ఖరారు కావాల్సి ఉంది. అయితే తేదీలు మాత్రం ఖరారు కావాల్సివుంది. చాలా ప్రాంతాల్లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. ఆ షెడ్యూల్ చెక్ చేసి అప్పుడు తేదీలను ప్రకటించనున్నారు. ఇక చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వరుసగా రోడ్ షోలు, సభలకు ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో కలిసి రోడ్ షోలకు హాజరయ్యారు. ఇందులోభాగంగా ఈనెల 23న నెల్లిమర్ల, విజయనగరం, 24న రైల్వేకోడూరు, రాజంపేట ఎన్నికల ప్రచారంలో సంయుక్తంగా పాల్గొంటారు. ఇక చంద్రబాబు 20న గూడూరు, సర్వేపల్లి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో రోడ్ షోలకు హాజరుకానున్నారు. తాము అధికారంలోకి రాగానే చేయబోయే కార్యక్రమాలు, మేనిఫెస్టోలోని కీలక అంశాలను వెల్లడించే ఛాన్స్ ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# బాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దు

● ప్యాకేజీ స్టార్‌కు పెళ్లిళ్లే కాదు.. నియోజకవర్గాలు కూడా నాలుగు

● మేమంతా సిద్ధం బస్సు యాత్ర 18వ రోజు సభలో జగన్




కాకినాడ: వైఎస్సార్‌సీపీకీ ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పసుపుపతి నిద్రలేచి వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు.మేమంతా సిద్ధం బస్సు యాత్ర 18వ రోజు తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని.. జైత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన మీ బిడ్డకు తోడుగా ఉండేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. మీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు.

వచ్చే ఐదేళ్ల కాలంలో మీకు ఈరోజు జగన్ ద్వారా అందుతున్న పథకాలు కొనసాగాలా.. వద్దా అన్నది మీ ఓటు ద్వారా నిర్ణయం అవుతుందన్నారు. జగన్‌కు ఓటేస్తే.. ఫ్యాన్‌పై రెండు ఓట్లు వేస్తే.. పథకాలన్నీ కొనసాగతాయి లేదంటే బాబు మార్క్‌తో. మోసాలతో పథకాలన్నీ ముగిసిపోతాయన్నారు. ఇది బాబు చెబుతున్న చరిత్ర.. బాబు చూసిన ఏ ఒక్కరికైనా అర్థమయ్యే చరిత్ర అన్నారు.

మ్యానిఫెస్టోతో మోసం చేయడానికి బాబు మళ్లీ సిద్ధం అయ్యాడని.. జగన్‌కు ఓటేస్తే.. పట్టణాల్లోనూ, వార్డుల్లోనూ జగన్ మార్క్ సచివాలయ సేవలన్నీ కొనసాగుతాయన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. ఇంటి వద్దే మూడు వేల రూపాయల పెన్షన్ అందుతుంది. అదే సమయంలో పెన్షన్ అందిస్తున్న జగన్ మార్క్ పౌర సేవల వ్యవస్థ కొనసాగుతుందన్నారు. ఏకంగా రెండు లక్షల డబ్బై కోట్ల రూపాయలను నేరుగా నా అక్క చెల్లెమ్మ ఖాతాల్లోకి జమ చేశామని.. ఎక్కడ వివక్ష లేకుండా, లంచాలు లేకుండా పాలన కొనసాగిందన్నారు. లేదంటే ఇప్పుడు జరుగుతున్న దానికి బాబు మార్క్ ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. మళ్లీ దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడం జరుగుతుందని పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే ఒక చంద్రముఖి నిద్ర లేస్తుంది.. మళ్లీ ఒక పసుపుపతి నిద్ర లేస్తాడు.. వదల బొమ్మాళి.. వదల బొమ్మాళి అంటూ మీ రక్తం తాగేందుకు మీ ఇంటికే వస్తాడని హెచ్చరించారు.

జన్మభూమి కమిటీలతో మొదలు చంద్రబాబు దాకా, పెత్తందార్ల దోపిడీ వర్గానికి మన పేదల అనుకూల వర్గానికి ఒక క్లాస్‌వార్ జరుగుతోందన్నారు. ఈ జరుగుతున్న యుద్ధంలో పేదల భవిష్యత్ కొరకు.. వ్యతిరేక కూటమితో యుద్ధం జరుగుతుందని.. ఈ పేదల వ్యతిరేక కూటమిని ఓడించేందుకు మీరంతా కూడా సిద్ధమేనా అని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కావు.. రాబోయే 60 నెలల పాటు ఎలాంటి పరిపాలన ఉండాలని నిర్ణయించే ఎన్నికలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒకటి లేదన్నారు. 2014లో ఇదే ముగ్గురు కలిసి కొన్ని ముఖ్యమైన హామీలు ఇచ్చారు..అవి చేశారా? అని సీఎం జగన్ ప్రశ్నించారు. ఆడబిడ్డ పుడితే 25 వేలు అకౌంట్‌లో వేస్తామన్నారు వేశారా? రైతు రుణమాఫీ చేస్తామన్నారు చేశారా? అని ధ్వజమెత్తారు. కొత్తగా సూపర్ సిక్స్ అంటున్నారు. నమ్ముతారా అంటూ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో నే తాము గెలిస్తే పథకాలు కొనసాగుతాయని చెప్పారు. టీడీపీకి ఓటు వేస్తే పథకలు రద్దు చేస్తారని చెప్పారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వం రావాలని పేర్కొన్నారు. మీరు వేసె ఓటే ఐదేళ్ల భవిష్యత్తు అని సీఎం జగన్ తెలిపారు.

## హుందాతనం, ఆత్మీయ పలకరింపులు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజక వర్గ కూటమి బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) తన ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా కొనసాగిస్తున్నారు. ఎక్క డో ఢిల్లీలో ఉండే సుజనా సామాన్య ప్రజలను సరైన రీతిలో పలకరించగలరా అనే ప్రచారానికి భిన్నంగా సుజనా ప్రచారం సాగుతోంది. పేద వర్గాల ప్రజలతో ఆయన పలకరింపులు ఆత్మీయంగా ఉంటున్నాయి. ప్రత్యర్థుల ప్రచారాన్ని గమనించిన ప్రజలకు సుజనా వ్యవహరిస్తున్న ప్రచార శైలిని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో ఉండే అనుమానాలు అన్నీ సుజనా వ్యవహారశైలితో పటాపంచలయ్యాయి. తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తాను ఎవుడు ఇలాగే ఉంటానని సుజనా ప్రజలతో చెబుతున్నారు. కొందరు రాజకీయ నాయకుల ప్రసంగాల తీరుకు భిన్నంగా ఆయన ప్రసంగాలు హుందాగా ఉంటున్నాయి. ప్రత్యర్థులను కించపరిచేలా సుజనా మాట్లాడడం లేదు. పరుష పదజాలాన్ని ఉపయోగించడం లేదు. తాను ప్రజలకు ఏం చేయబోయేది స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు. అది కూడా సమస్యను ఆకళింపు చేసుకున్న తర్వాతనే తన నిర్ణయాన్ని చెబుతున్నారు. నియోజక వర్గంలో కొండ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా నివాసాలు ఉంటున్నందున కొండల శిఖర ప్రదేశాల్లో ఉంటున్న ప్రజలతో కూడా ఆత్మీయంగా పలకరింపులు చేస్తున్నారు. ఇన్ని ఎన్నికలు జరిగినా ఇలా కొండ చివరి వరకు వచ్చిన నాయకుడు సుజనా మాత్రమేనని స్థానికులు అంటున్నారు. మొత్తంగా ప్రజల ఆదరణతో సుజనా విజయం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయని కూటమి శ్రేణులు ధీమాగా చెబుతున్నాయి.

### తెలుగుదేశంపై ఈసీకి

## వైసీపీ బృందం ఫిర్యాదు




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ట్విట్టర్ లో తెలుగుదేశం చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనాను రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈమేరకు వెలగపూడి సచివాలయం నందు శుక్రవారం ఆధారాలతో ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల వేళ తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారానికి పాల్పడుతోందని మల్లాది విష్ణు ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కొన్ని రోజులుగా విషం కక్కుతూ ప్రజల్లో అపోహలు కల్పించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా ద్వారా, వాయిస్ మెసేజ్ ల రూపంలో, బహిరంగ సభల్లో కించపరిచేలా మాట్లాడుతూ పదేపదే ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారని నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి శవ రాజకీయాలు చేస్తున్నారంటూ ట్విట్టర్ లో టీడీపీ సోషల్ మీడియా చేస్తున్న ప్రచారం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు తెలిపారు. వ్యక్తిత్వ హననం సరికాదని ఈసీ స్పష్టంగా చెప్పినప్పటికీ, చంద్రబాబు, టీడీపీ నేతల బుద్ధి మాత్రం మారడం లేదన్నారు. ఎదుటి వారిపై బురదచల్లి రాజకీయ లబ్ధిపొందాలనే నీచమైన స్వభావం కలిగిన వ్యక్తి చంద్రబాబు అని ధ్వజమెత్తారు.

**హింసా రాజకీయాలకు టీడీపీ తెరదీసింది**

రాష్ట్రంలో హింసా రాజకీయాలకు తెలుగుదేశం తెరదీసిందని మల్లాది విష్ణు అన్నారు. ఓటమి భయంతో అమాయకులపై దాడులకు తెగబడుతున్నారని, మంగళగిరిలో లోకేష్ బ్యాచ్ దాష్టీకానికి ఒక నిండు ప్రాణం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. నారా లోకేష్ ట్విట్టర్ పోస్టులు, బహిరంగ సభలో రెచ్చగొట్టేలా చేస్తున్న ప్రసంగాలే ఇందుకు ప్రధాన కారణమని ఆరోపించారు. శవ రాజకీయాలకు తెలుగుదేశం పార్టీకి కొత్తేమీ కాదని, వంగవీటి మోహన రంగా హత్య నుంచి మంగళగిరి ఘటన వరకు టీడీపీ శవ రాజకీయాలనే నమ్ముకుందని విమర్శించారు. అలాగే వాలంటీర్ల వ్యవస్థపై కోపంతో అవ్వాతాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి 30 మంది అమాయకుల ప్రాణాలు పోవడానికి కారకులయ్యారని ఆరోపించారు. అధికారులను, సమాజంలోని అన్నివర్గాలను భయపెట్టి అధికారంలోకి రావాలని తెలుగుదేశం ప్రయత్నిస్తోంది తప్ప కూటమికి ఒక స్పష్టమైన అజెండా అంటూ లేదని విమర్శించారు.

# పాలించమని అధికారమిస్తే వ్యవస్థలన్నీ నాశనం



● అధికారముందనే అహంకారంతో జగన్ దోపిడీ, విధ్వంసం ● ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ప్రాణాలతో ఆటలు ● కూటమి ప్రభుత్వం రాగానే సర్పంచులకు విధులు...నిధులు ● సీమలో జగన్ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు ● జగన్ చెప్పే మాటలకు...చేసే పనులకు పొంతన ఉండదు ● మాదాసి కురబలను ఎస్సీల్లో చేర్చుతాం ● సామాన్యులకు టికెట్లు ఇచ్చిన చరిత్ర టీడీపీది ● ఆలూరు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

ఆలూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ చరిత్ర, ప్రజల భవిష్యత్ మార్చే ఎన్నికలివి. నా ప్రాణ సమానమైన కార్యకర్తలు కసిగా పనిచేయాలి.దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సైకో రెడ్డి రాష్ట్రం నుంచి మీ ఓటుతో తరిమికొట్టండి. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. సాధారణ కార్యకర్త వీరభద్ర గౌడ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. ఒక ఎంపీటీసీని ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాం. కురబ కులస్థుడు ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళతాడని మీరు ఊహించారా? వీరిద్దరినీ గెలిపించడం ప్రజాస్వామ్యానికి మీరిచ్చే గౌరవం. వీరిద్దరినీ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. ఆలూరు ప్రజలు అదరగొడుతున్నారు. ఎన్నికలకు సై అంటూ కర్నూలు జిల్లా కదం తొక్కుతోందన్నారు.

**ముస్లింలకు న్యాయం చేసేది టీడీపీనే**

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, యువతకు అండగా నిలబడాలని, వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలనే ఉద్దేశంతో పొత్తుకు ముందుకొచ్చాం. మేము సైతం పనిచేస్తామని జన సైనికులు , బీజేపీ కార్యకర్తలు ముందుకు రావాలి. కేంద్రంలో రాబోయేది ఎన్డీఏనే . మన రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ సహకారం ఎంతో అవసరం. అందుకే జట్టు కట్టాం. మైనారిటీ సోదరులందరూ ముందుకొచ్చి కూటమి గెలుపుకు కృషిచేయాలి. ముస్లింలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం. అధికారంలోకి వచ్చాక ముస్లింలకు అండగా నిలబడతాం. ఆర్థికంగా ఆదుకుంటామన్నారు.

**ఇక్కడ పులి అంటాడు...ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు**

ముఖ్యమంత్రిగా గెలిపిస్తే జగన్ రెడ్డి ఏం చేశాడు? ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నాడు. రాష్ట్రాన్ని గాలికొదిలేశాడు. 13 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. కేంద్రం సహకారంతో భవిష్యత్ లో అందరి జీవితాల్లో వెలుగులు తెస్తాం. ఆలూరు ఎప్పుడొచ్చిన వైకుంఠం శ్రీరాములు నాకు గుర్తు వస్తాడు. కొందరు స్వార్థంతో పక్కకు పోయినా వైకుంఠం టీడీపీతోనే ఉండిపోయాడు. శివప్రసాద్, జ్యోతిని పార్టీ ఆదరించి ఆదుకుంటుంది. కపట్రాల కుటుంబానికి అండగా నిలబడతాం. దుర్మార్గుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు త్యాగాలు చేయాల్సి వచ్చింది. అందుకు కోట్ల కుటుంబం ముందుకొచ్చింది. కోట్ల సుజాతమ్మ గారికి అధికారంలోకి వచ్చాక సముచిత స్థానం ఇస్తాం. వెనుకబడిన కర్నూలు జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా. అధికార మదంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డి ప్రజలు బుద్ధి చెప్పాలి. జగన్ రెడ్డికి జే గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను. రాష్ట్రాన్ని దోపిడీ చేసిన వ్యక్తిని ఇలా కాక మరేలా పిలుస్తాం. అన్నిరంగాలకు నాశనం చేశాడు. నిన్నటి వరకూ పరదాలు కట్టుకుని తిరిగాడు. నేడు నెత్తిన చేయిపెడుతున్నాడని విమర్శించారు

**సీమలో ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశావా జగన్**

నేను సాగునీటి ప్రాజెక్టులకు రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశా. ఈ ఐదేళ్లలో రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు ఇచ్చాడా. సాగు, తాగునీరు ఇచ్చాడా అని అడుగుతున్నా. దమ్ముంటే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సీమకు ఒక్క పరిశ్రమ తెచ్చాడా. ఉద్యోగం ఇచ్చాడా, డీఎస్సీ తెచ్చాడా. వాలంటీర్ ఉద్యోగం ఇస్తే ఉపాధి కల్పించినట్టేనా. జగన్ రెడ్డి మాత్రమే పెత్తనం చేస్తూ మనమంతా బానిసలుగా ఉండాలి. మీ జీవితాలు బాగుపడ్డాయా, మీ ఆదాయాలు పెరిగాయా, మీ కష్టాలు తీరాయా,? వరి టమాటా , మిరప, పత్తి, రైతులు బాగున్నారా? రైతు భరోసా కేంద్రాలు కాదు..రైతు దగా కేంద్రాలు. నీరిస్తే పొలాలు బంగారం పండుతాయి. కానీ దుర్మార్గుడు నీరివ్వకుండా ప్రగల్భాలు పలుకుతున్నాడు. స్కూలుకు రంగులు కొడితే నాణ్యత పెరుగుతుందని ఆలోచించే దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు.

**ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ఆరోగ్యంతో ఆటలు**

విద్యపై పెట్టిన ఖర్చు ఎంత, వచ్చిన ఫలితాలు ఎంత, దోచుకుని, దాచుకున్నది ఎంతో సమాధానం చెప్పాలి. ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి మరింత ఘోరం. కనీసం దూదికి కూడా దిక్కులేదు. పేదలకు కనీసం మందులు ఇవ్వడం లేదు. ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందడం లేదు. కరువు సీమ రాయలసీమను ఆదుకున్నాను. వ్యవసాయ రంగానికి ప్రోత్సాహకాలు అందించాను. సీమలో 90 శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలు ఇచ్చాం . అనంతపురంలో కియా మోటార్స్ తీసుకువచ్చాం . కడప విమానాశ్రయాన్ని మేమే అభివృద్ధి చేశాం. మద్యపాన నిషేధం పేరుతో ప్రజలను జగన్ రెడ్డి నిండా ముంచాడు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నాడు. ఏమైంది? వారంలో సీపీఎస్ రద్దు చేస్తామన్న హామీ ఏమైంది ? మాట తప్పిన జగన్ కు ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు.

**బలహీన వర్గాలకు అండగా టీడీపీ**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. అందులో భాగంగానే మాదాసి కురబలను ఎస్సీ జాబితాలో చేరుస్తాం. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సి ఉంది . కూటమి వచ్చాక సర్పంచులకు నిధులు, విధులు ఇస్తాం . జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. కురుక్షేత్ర యుద్ధంలో ధర్మానిదే విజయం. సంపద సృష్టించి ఆదాయం పెంచి ప్రజలకు పంచుతామని ఆలూరు సాక్షిగా హామీ ఇస్తున్నానని చంద్రబాబు నాయుడు అన్నారు.

## బాలల న్యాయ చట్టం పరిధిలో పనిచేస్తాం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో బాలల న్యాయ చట్టం పరిధిలో మాత్రమే రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ పనిచేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్, గోండు సీతారాం, బత్తుల పద్మావతి, త్రివర్ణ ఆదిలక్ష్మి తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద బహిరంగ సభ లో కొంత మంది దుండగులు రాళ్ళతో దాడిచేసి గాయపర్చిన సంఘటన నేపథ్యంలో కొంతమంది వ్యక్తులు బాలల హక్కుల కమిషన్ మీద అవగాహన లేకుండా అపనిందలు వేస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం రూపొందించిన చట్టాలు ప్రకారం వ్యవస్థ తమ పని తాము చేసుకు పోతారని, ఎవరూ కూడా అతీతులు కారని తెలిపారు. ఎక్కడ కూడా పోలీసు, ఇతర అధికారులు బాలల హక్కులు ఉల్లంఘన చేసినట్టు కమిషన్ కు ఫిర్యాదులు రాలేదని తెలిపారు. కమిషన్ కు వచ్చిన సమస్యలను, ఫిర్యాదులపై విచారణ చేపట్టి వాటిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కు సిఫార్సు లు చేస్తుందని తెలిపారు. నిందితులు ఇద్దరు కూడా మెజర్లు అని తెలిపారు. ఎక్కడైనా ఎప్పుడైనా బాలల హక్కుల కు ఉల్లంఘన జరిగినట్లు భావిస్తే తమకు పూర్తి స్థాయిలో అధారాలుతో ఫిర్యాదు చేస్తే తప్పకుండా కమిషన్ స్పందించి విచారణ చేపడుతుందని తెలిపారు.

అంతే కాని ప్రసార మాధ్యమాల్లో బాలల హక్కుల గురుంచి నిరాదరణ ఆరోపణలు చేయడం తగదని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా బాలలకు రక్షణ సంరక్షణ చర్యలు కమిషన్ తీసుకుంటున్నామని, అన్నీ విధాలుగా వారి హక్కులుకు భంగం కలగకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు ఎక్కడైనా ఎవ్వరైనా బాలల హక్కులు కు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వాటిని సుమోటోగా తీసుకొని బాలల హక్కుల కమిషన్ ద్వారా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిబ్బందిలో ఎన్నికల కమిషన్ ఆత్మస్థైర్యాన్ని కలిగించాలి

● ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాతే చర్యలు చేపట్టాలి ● పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య ఉన్న సందిగ్ధత తొలగిస్తూ తగు సూచనలు జారీ చేయాలి ● పోలింగ్ సిబ్బందిని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ముందురోజు మధ్యాహ్నానికి చేరేలా పంపాలి ● ఎన్నికల నిర్వహణకు సరిపడా నిధులు విడుదల చేసి , సిబ్బందిపై ఆర్థిక భారం పడకుండా చూడాలి ● నిజాయితీగా కష్టపడి పని చేస్తున్న సిబ్బంది, అధికారులకు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపిజేఏసి అమరావతి వారికి అండ



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల నిర్వహణలో నిజాయితీగా కష్టపడి పని చేసే అధికారులు, సిబ్బందిలో ఎన్నికల కమిషన్ ఆత్మ ధైర్యాన్ని కలిగించాలని ఏపీ రెవెన్యూ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరింది. శుక్రవారం సచివాలయంలోని ఐదవ బ్లాక్ లో ఎన్నికల ప్రధాన అధికారిని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు కోశాధికారి మురళీకృష్ణ నాయుడు అలాగే ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రమేష్ కుమార్ ఇతర రాష్ట్ర నాయకులు ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న లోక్ సభ/అసెంబ్లీ సాధారణ ఎన్నికలు -2024 నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది/అధికారుల పై ఎక్కువ సంఖ్యలో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నందున, దాదావు ఎక్కువ శాతం రుజువు కాకపోయినప్పటికీ, నిజాయితీగా కష్టపడి పనిచేసే వారిలో ఆత్మ స్థైర్యం కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది కులాన్ని బట్టి ఆ కుల నేతలకు సహాయ సహకారములు అందిస్తారనే ఆలోచనలతో కూడా పిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. తీవ్ర ఒత్తిడిలో జరుగుతున్న ప్రస్తుత ఎన్నికల్లో నిరాధారమైన ఆరోపణలు ఎక్కువగా వస్తున్నందున, ఎన్నికల నిర్వహణలో నిజాయితీగా కష్టపడి పనిచేసే అధికారులు/ సిబ్బందిలో ఎన్నికల కమిషన్ ఆత్మస్థైర్యాన్ని నింపాలని తద్వారా ఎన్నికల నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని కోరారు. అలాగే విధుల్లో ఉన్న అధికారులు/ సిబ్బంది పై రాజకీయ పార్టీలు చేస్తున్న నిరాధారమైన ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాతే చర్యలు చేపట్టాలనీ తద్వారా నిజాయితీగా కష్టపడి పనిచేసే వారి నైతిక స్థైర్యం దెబ్బ తినకుండా ఉంటుందని ప్రధాని ఎన్నికల అధికారిని కోరారు. పోస్టల్ బ్యాలెట్ నమోదు, జారీ ప్రక్రియలో కొంతమంది అధికారుల మధ్య ఉన్న సందిగ్ధత తొలగిస్తూ తక్షణమే తగు సూచనలు జారీ చేయాలని కోరారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకుని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి శిక్షణా తరగతుల వద్ద ఏర్పాటు చేయబడిన ఫెసిలిటెషన్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. కానీ, ఈ ప్రక్రియ వల్ల ఉదాహరణకు ఒక నియోజకవర్గంలో పనిచేస్తున్న మొత్తం ఎన్నికల సిబ్బందిలో 70% మందికి అదే జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఓటు హక్కు ఉందని, మిగిలిన దాదావు 30% మందికిప్రక్క జిల్లాల్లో ఓటు హక్కు ఉందని, వీటన్నిటి నిర్వహణ కొరకు ఉన్నతాధికారులు చాలా ప్రయాసలకు గురి కావాల్సి ఉందని, అలాగే ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న వారి కోసం ఆయా జిల్లాల నుండి పోస్టల్ ఓటు తెప్పించుకుని, పోల్ అయిన తర్వాత తిరిగి ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు కు పంపాల్సిన అవసరం ఉందనీ, ఈ ప్రక్రియ అంతా చాలా ఇబ్బందులతో కూడి ఉన్నందున, వారి వారి ఓటు హక్కును వారి వారి స్వంత నియోజకవర్గంలో ఏర్పాటు చేసే ఫెలిసిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి మే నెలలోని మొదటి వారంలో స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించి తద్వారా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలనీ కోరారు. గతంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సందర్భంగా కొంతమంది ఉన్నతాధికారులు వారి వారి రిసెప్షన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందిని, పోలింగ్ ముందు రోజు సాయత్రం లేదా లేట్ నైట్ వరకూ ఉంచడం వలన, ఆయా పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకునేసరికి చాలా లేట్ అవుతున్నందున మరుసటి రోజు పోలింగ్ అరేంజ్మెంట్స్ చేసుకోవడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. అలాగే, ఈ వేసవి కాలంలో అత్యంత వేడి గాలులు/వడగాల్పులు వేస్తాయని ఇప్పటికే డిజాస్టర్ మేనేజ్మెంట్ వారు సూచించిన నేపద్యంలో మరియు రిటర్నింగ్ అధికారి బుక్ నిబంధనలు అనుసరించి, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను రెండు రోజులు ముందుగానే నిర్వహించి, ఒక రోజు ముందుగా సంబంధిత పోలింగ్ స్టేషన్ కు వెళ్లాల్సిన పోలింగ్ సిబ్బందినీ, సిబ్బందికి ఇవ్వవలసిన పోలింగ్ సామాగ్రినీ అందజేసి త్వరితగతిన పోలింగ్ ముందు రోజు మధ్యానానికి సంబంధిత పోలింగ్ స్టేషన్స్ కు చేరుకునే ఏర్పాట్లు చేసి పోలింగ్ రోజు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించుకునే వాతావరణం పోలింగ్ సిబ్బందికి కల్పించాలనీ కోరడమైనది. 2019 లో నిర్వహించిన ఎన్నికల ఖర్చులు 2023 వరకూ చెల్లిస్తూనే ఉండడంతో, ఆ నాడు ఎన్నికలు నిర్వహించిన సిబ్బంది వారి జీతాలు నుండి ముందుగా బకాయిలు తీర్చిన నియోజకవర్గాలు రాష్ట్రంలో చాలానే ఉన్నాయి.కావున, ఈ 2024 సాధారణ ఎన్నికలలో సరిపడా బడ్జెట్ కేటాయించి బిల్లులు త్వరితగతిన విడుదలయ్యేలా ఎన్నికల కమిషను చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకూ రూః 203 కోట్ల బడ్జెట్ విడుదల చేసినట్లు ప్రకటించినా అందులో కొంత మాత్రమే ఏ.సి బిల్స్ రూపంలో ఖర్చు చేసుకునే అవకాశం ఇచ్చారు. ఎన్నికల కమిషన్ అంచనాల ప్రకారం, ఇంకా చెల్లించాల్సిన దాదావు రూః 700 కోట్ల రూపాయలు నిధులు వెంటనే చెల్లించాలని, విడుదలైన నిధులు జిల్లా ఎన్నికల అధికారులు ద్వారా సంబంధిత నియోజకవర్గ స్థాయిలో ఆర్.ఓ మరియు ఏ.ఆర్.ఓ లు కు ఎన్నికల నిర్వహణకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితా నిరంతర నవీకరణ జరుగుతున్న నేపథ్యంలో, పోలింగ్ బూత్ స్థాయిలో బి.ఎల్.ఓ, సూపర్వైజర్ విధులు నిర్వహిస్తున్నారు. వారికి ఎన్నికల కమిషన్ ద్వారా గౌరవ వేతనం అందిస్తుంటారు. కానీ గడచిన రెండు సంవత్సరాలుగా ఓటర్ల జాబితా నవీకరణకు పోలింగ్ బూత్ స్థాయిలో బి.ఎల్.ఓ సూపర్వైజర్ లు నిరంతర కృషి చేసినప్పటికీ వాటికి గౌరవ వేతనం చెల్లించలేదు. ఎన్నికల కమిషను వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్రంలోని అందరూ బి.ఎల్.ఓ, సూపర్వైజర్ల గౌరవ వేతనం బకాయిలు తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతో తీవ్రమైన, హోరాహోరి ఒత్తిడిలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఎలాంటి ఆరోపణలకు, విమర్శలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని కోరుకుంటూ, అలాగే నిజాయితీగా కష్టపడి ఎన్నికలు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికారులు ఎలాంటి ఒత్తిడులు, ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నిజాయితీగా కష్టపడి పని చేస్తున్న సిబ్బంది, అధికారులకు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపిజేఏసి అమరావతి వారికి అండగా ఉంటుందని తెలిపారు. అన్ని విషయాలు సానుకూలంగా విన్న సీఈఓ ముకేష్ కుమార్ మీనా, స్పందిస్తూ తప్పకుండా అన్ని విషయాలపై పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన ఎన్నికల అధికారి గారిని కలిసిన వారిలో ఏపీ జే.ఏ.సి అమరావతి సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు, ఏపీ రెవెన్యూ సర్విసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రమేష్ కుమార్, ఏపీ జేఏసీ అమరావతి కోశాధికారి వి.వి. మురళీకృష్ణ నాయుడు, డివ్యూటీ కలెక్టర్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోన ఆంజనేయ కుమార్, గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ, ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనుపమ, గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య, ఏపీ ఆర్ యస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ వి రాజేష్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్ నెం. 17, K.Z, G.H.M.C ఖైరతాబాద్, హైదరాబాద్

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

**నిట్ నెం.01/EE/CIRCLE-17/KZ/GHMC/2024-25,** **తేదీ: 19-04-2024**

**పని పేరు:** సివిల్ పనుల సంఖ్య (1). **అంచనా వ్యయం : 7.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు పనుల కొరకు క్రమ సంఖ్య 1 నుండి 1 కిప్రారంభ తేది మరియు సమయం :** 20-04-2024 మ॥ 12.00 గం॥ల నుండి 23-04-2024 మ॥ 12.00 గం॥ల వరకు మాత్రమే. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 17, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. e-mail: అడ్రస్ eec17.ghmc@gmail.com, మొబైల్ నెం. 7337557246.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, K.Z, GHMC

DIPR.RO.No.11935-PP/CL/Advt/1/2024-25 , Dt : 19-04-2024

**Invesco Mutual Fund**

The details of upcoming Investor Awareness Program(s) ('IAP') are as follows:

| Date | Time | Join the Zoom Video Call | Meeting ID | Passcode |
|---|---|---|---|---|
| Apr 25, 2024 | 4.00pm | https://invesco.zoom.us/j/84762402196?pwd=bTWROPMyCpUEh6n8JydXasBJJJhSbZ.1 | 847 6240 2196 | 284256 |

Those who are interested to attend IAP are requested to email the details to us at iap@invesco.com

Date: Apr 20, 2024

Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

# సంపాదకీయం

editpage@suryaa.com

పాలస్తీనాలోని ప్రముఖ నగరం గాజాలో మానవీయ పరిస్థితులు మంటగలుస్తున్నాయని, రంజాన్ పండుగ నేపథ్యంలో సత్వరమే బేషరతుగా ఇజ్రాయిల్ సైనిక దాడులను/కాల్పులను ఆపాలని, హమాస్ చేపట్టిన బందీలను వెంటనే విడుదల చేయాలని 25 మార్చి 2024న తొలిసారి యూఎస్ గైర్హాజర్ అయినా ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఏకాభిప్రాయానికి వచ్చి ప్రకటన చేయడం ఆహ్వానించదగిన పరిణామం. ఐరాస భద్రతామండలి ఆలస్యంగానైనా ఇటీవల తీసుకున్న తీర్మానం ప్రకారం గాజా నగరవాసులకు మానవీయ సహాయం సత్వరమే అందించాలని నిర్ణయించడం కూడా ముదావహంగా ఉన్నది. యూఎన్ భద్రతామండలి తీర్మానం సూచన మాత్రమే అని, వెంటనే కాల్పుల విరమణ అమలు కావడం ఆయా దేశాల మీద మాత్రమే ఆధారపడుతుందని యూఎస్ తెలుపడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య విభేదాలు మరిచి కాల్పుల విరమణను అమలు పరచాలని, మానవీయత మంటగలిసే యుద్ధాలు శాశ్వత పరిష్కారాలు కావని ఇరుపక్షాలు గుణపాఠం నేర్చుకోవాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని వలసలు వెళ్లడం, పిల్లలు కూడా తుది శ్వాస విడవడం హృదయవిదారకంగా ఉండడం చూస్తున్నాం.

## గాజా మారణహోమం ఇంకెన్నాళ్లు!

07 అక్టోబర్ 2023న హమాస్ ఆకస్మికంగా దక్షిణ ఇజ్రాయిల్ ఆవాసాలపై చేసిన దాడుల్లో 1,200 మంది మరణించగా, 240 మంది బందీలుగా హమాస్ చేతుల్లో పట్టుబడ్డారు. మానవీయ సేవల్లో భాగంగా పోలియో, టిబి, మీసిల్స్, హెపటైటిస్ లాంటి ప్రమాదకర వ్యాధుల కట్టడికి యూనిసెఫ్ ద్వారా 6 లక్షలకు పైగా డోసుల టీకాలు గాజా నగర పిల్లల నిమిత్తం అందించబడ్డాయి. వీటితో పాటు దాదాపు వేయి ట్రక్కులకు పైగా ఆహారం, నీరు, ఔషధాలు, గుడార సామాగ్రి కూడా అందించబడుతున్నది. గాజాలో నేడు స్మశాన వాతావరణం కనిపిస్తున్నది. ఆహారం, సురక్షిత తాగునీరు, కనీస ఔషధాలు కరువైనాయి. ఇంత జరిగినా హమాస్‌ను తుదముట్టించే వరకు ఈ యుద్ధం 2024లో కూడా సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుందని ఇజ్రాయిల్ మిలిటరీ అధికారులు తెలుపడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి.

ఈ యుద్ధంతో గాజా నగరంలో 85 శాతం జనాభాకు (మొత్తం జనాభా 23 లక్షలు) పైగా ప్రజలు తమ ఇండ్లను కోల్పోయి వలసలు వెల్లడి జరిగింది. ఇప్పటి వరకు 31,000 మందికి పైగా పాలస్తీనియన్లు, అందులో 13,000 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో పాటు 70,000లకు పైగా మంది పౌరులు గాయపడడం నమోదైంది. గత నవంబర్‌లో జరిగి తాత్కాలిక ఒప్పందం ప్రకారం కొద్దిమంది ఇజ్రాయిల్‌కు చెందిన బందీలను హమాస్ విడుదల చేయడం, ఇజ్రాయిల్ కాల్పుల్లో 30కి పైగా బందీలు చనిపోవడం కూడా జరిగిపోయింది. చనిపోయిన వారిలో సైనికులతో పాటు సాధారణ అమాయక పౌరులు/పిల్లలు కూడా ఉండడం యుద్ధ నీతి నియమాల ఉల్లంఘణ కిందికి వస్తుందని కూడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గాజా ప్రజలు, పిల్లలు ఆకలి కేకలు వేయడం, కనీస అవసరాలకు అర్రులు చాచడం చూస్తున్నాం. గాజాలో నిత్యావసర సరుకుల ధరలు చుక్కలను అంటుతుంటున్నాయి. ఇజ్రాయిల్ విచక్షణారహితంగా పౌర ఆవాసాలపై కావాలనే దాడులు చేయడంతో యుద్ధ నీతి తుంగలో తొక్కినట్లు అయ్యింది. ఇజ్రాయిల్ ఏరియల్ బాంబులు, "డంబ్ బాంబులు" నగరాలపై లక్ష్యంగా ప్రయోగిస్తుండడంతో సాధారణ పౌరులు, పిల్లలు చనిపోవడం లేదా గాయపడడంతో పాటు ఇండ్లు నేలమట్టం కావడం అమానవీయంగా తోస్తున్నది.

యెమెన్‌కు చెందిన ఇరానీ–బ్యాక్డ్ హౌతీస్ సంస్థ గత నవంబర్ 2023 నుంచి పాలస్తీనా ఇస్లామిక్ హమాస్ సంస్థకు సంఘీభావంగా ఎర్ర సముద్రం మీదుగా ఇజ్రాయిల్‌తో పోరు చేస్తున్నది. దీనితో భారత్ లాంటి దేశాలకు ముడి చమురు రవాణాకు దగ్గరి దారైన సుయజ్ కెనాల్ మార్గాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ప్రత్యామ్నాయ 'కేప్ ఆఫ్ గుడ్ హోప్' మార్గంలో ముడి చమురు రవాణాకు దూరాలు పెరిగి భారత్, యూరోప్ దేశాలపై రవాణా ఖర్చుల ఆర్థిక భారం అధికం అవుతున్నది.

గాజాలో జరుగుతున్న మారణహోమానికి ఇజ్రాయిల్ చరమగీతం పాడాలని, సత్వరమే బేషరతుగా ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించి గాజా ముస్లిమ్ సమాజం ఆనందంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకోవాలని ప్రపంచ మానవాళి ఆశపడుతున్నది. ఇప్పటికైనా ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ మానవత్వ కోణంలో యుద్ధాన్ని ఆపాలని కోరుకుందాం.

# మైండ్‌గేమ్‌తో ప్రజలను మాయ చేయొచ్చా?

-ఫిరోజ్ ఖాన్
9640466464

■ 'బీ టీమ్' ప్రచారంతో నష్టపోయిన బీజేపీ ■ ఎమ్మెల్యేలు చేజారకుండా ఉండేందుకు బీఆర్ఎస్ యత్నాలు ■ ప్రజలు ఎవరి మాటలు నమ్ముతున్నారు? ■ విపక్షాలను వీక్ చేసేందుకు వ్యూహాలు ■ 'ఏ-టీమ్' మచ్చను తొలగించుకునే లక్ష్యం

నాతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు.. ఏడాది తర్వాత ఈ ప్రభుత్వం ఉండదు' ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి.. 'కాంగ్రెస్ సర్కారు ఎక్కువ రోజులు ఉండదు.. రేవంత్ రెడ్డి సీఎంగా కొనసాగే అవకాశాలు తక్కువ'... ఇవీ బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి కామెంట్స్... 'బీఆర్ఎస్ఎల్పీ త్వరలోనే 'హస్తం'లో విలీనమవుతుంది. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు..' కాంగ్రెస్ నేతల లీకులివి.. పార్లమెంట్ ఎన్నికల వేళ ఆయా పార్టీల నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను మాయ చేసేలా ఉన్నాయి. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి జనాన్ని గందరగోళంలో పడేసే ఉద్దేశ్యంతోనే చేస్తున్నట్టు కనిపిస్తున్నాయి.

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాక.. రాష్ట్రంలో కమలం పార్టీ వేగంగా దూసుకెళ్లింది. ఒక సమయంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని భావించే పరిస్థితి వచ్చింది. అయితే పార్టీలో అంతర్గత విభేదాలతో స్టేట్ చీఫ్ పదవి నుంచి బండి సంజయ్ ను తప్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించారు. కేసీఆర్ పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉంటారనే పేరున్న కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా రెస్పాన్సిబిలిటీస్ తీసుకున్నాక.. కాంగ్రెస్ సరికొత్త ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డికి పదవి అప్పగించారని ప్రచారం మొదలుపెట్టింది. బీఆర్ఎస్.. బీజేపీకి 'బీ' టీమ్ అని, అందుకే బండి సంజయ్ ను తప్పించి.. కిషన్ రెడ్డిని ఎంపిక చేశారని పదేపదే చెప్పింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను అరెస్టు చేయకపోవడం ఇందుకు నిదర్శనంగా చూపించింది. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మినట్టు కనిపించారు. బీఆర్ఎస్ పై కోపంతో అప్పటి వరకు బీజేపీవైపు నిలిచిన వాళ్లు కాంగ్రెస్ వైపు మళ్లడం ప్రారంభించారు. బీజేపీకి సపోర్ట్ చేస్తే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆందోళన చెందారు. దీంతో వన్ సైడెడ్ గా కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారు. ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పవర్ లోకి వచ్చింది. బీజేపీ తీవ్రంగా నష్టపోయింది.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీపై వైపు దృష్టిసారించారు. ఎంపీలు వెంకటేశ్ నేత, రంజిత్ రెడ్డి వంటి వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరితోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్ లో చేరిపోయారు. నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. శ్రీహరి కూతురు కడియం కావ్యకు బీఆర్ఎస్ టికెట్టు కేటాయించినా.. ఆమె పార్టీని వీడి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు. ఇంకా కొందరు ఎంపీలు బీజేపీలో చేరిపోయారు. కీలక నేతలు మెల్లమెల్లగా పార్టీని వీడుతున్నారు. దీంతో పార్టీ బలహీనం కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదని బీఆర్ఎస్ ప్రచారం మొదలుపెట్టినట్లు తెలుస్తున్నది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఒకసారి తమతోనే ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చెప్పడం, రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని మరోసారి చెప్పడం, బీజేపీయే ప్రభుత్వాన్ని పడగొడుతుందని పేర్కొంటుండడం ప్రజలను గందరగోళంలో పడేస్తున్నది.



'అబ్ కీ బార్.. చార్ సౌ పార్' నినాదంతో లోక్ సభ ఎన్నికలకు వెళ్తున్న బీజేపీ తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన అనుభవంతో ముందుగా బీజేపీకి బీఆర్ఎస్ 'బీ–టీమ్' అనే మచ్చను తొలగించాలనుకుంటున్నది. తద్వారా రాష్ట్ర ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం పెరుగుతుందని భావిస్తున్నది. అందులో భాగంగానే ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితను అరెస్ట్ చేశారనే ప్రచారం సైతం జరుగుతున్నది. అంతేకాకుండా బీజేపీ నేతలు ఏక కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ను కలిపి విమర్శించారు. ఆ పార్టీల మధ్య అంతర్గత అవగాహన ఉందని ఆరోపిస్తున్నారు. ప్రచారంలో ఎక్కువ శాతం ప్రధాని మోడీ పైనే ఆధారపడుతున్నా.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదంటూ కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి వంటి నేతలు పదేపదే మాట్లాడుతున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరిస్తున్నారు. పనిలో పనిగా బీఆర్ఎస్ అవినీతిని సైతం లేవనెత్తుతున్నారు. తద్వారా తమకు ఏ పార్టీతోనూ ఎలాంటి అంతర్గత అవగాహన లేదని ప్రజల్లో తీసుకెళ్లి.. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని భావిస్తున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలను గెలవాలని టార్గెట్ గా పెట్టుకున్నది. ఇందుకోసం విపక్షాలను వీక్ చేసేలా అడుగులు వేస్తున్నది. ముందుగా బీఆర్ఎస్ ను టార్గెట్ చేసి అందులోని ఎంపీ, ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్పించుకుంటున్నది. పనిలో పనిగా బీజేపీకి చెందిన నేతలకు సైతం ద్వారాలు తెరిచింది. బలమైన అభ్యర్థులు దొరకని చోట ఇతర పార్టీల నేతలను చేర్పించుకొని టికెట్లు ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే బీఆర్ఎస్.. బీజేపీకి బీ టీమ్ అని ప్రచారం చేస్తున్నది. అందుకే రెండు పార్టీల నాయకులు తమ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తున్నది. ప్రజల్లో సింపతీ కోసం ప్రయత్నిస్తున్నది.

పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రకటలు ప్రజలతో 'మైండ్ గేమ్'ఆడేలా కనిపిస్తున్నాయి. ప్రజలను గందరగోళానికి గురి చేసి ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఉన్నాయి. అయితే తెలంగాణ ఓటర్లు అన్ని పార్టీలను నిశితంగా గమనిస్తున్నారు. నాయకుల మాటల్లోని అంతరార్థాలను గుర్తిస్తున్నారు. వాస్తవాలను గుర్తించి.. వాటిని సోషల్ మీడియా ద్వారా ప్రచారం సైతం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ నేతల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారనేది మాత్రం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చాకనే తేలనుంది.

# రష్యా దాడుల ఆరంభానికి రెండేళ్లు

-కనుమ ఎల్లారెడ్డి,
93915 23027

■ తగ్గేదే లేదంటున్న రష్యా, ఉక్రయిన్ దేశాలు ■ దేశ భవిష్యత్, పౌరుల సంక్షేమం ఆలోచించని నేతలు ■ పౌరులను పట్టించుకోని ఇరు దేశాలు ■ వరుసగా పెరుగుతున్న పౌరులు చిన్నారులు మరణాలు ■ ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు దక్కడంతో విశ్వం భయ కంపితం

రెండు సంవత్సరాలు నుంచి రష్యా, ఉక్రైన్ పోరు కొనసాగుతోంది. రెండిటి లో ఎవరు తగ్గడం లేదు. మేము వాళ్ళ క్షిపణులు కూల్చాం అని పరస్పర దాడులు చేసుకుంటున్నాయే కాని, అవి రెండు దేశ భవిష్యత్, పౌరుల సంక్షేమం ఆలోచించడం లేదు. ఒకసారి ఒకరి దాడి పై చేయి అయితే, మరోసారి ఇంకొకరిది పై చేయిగా ఉంటోంది. మధ్యలో నలిగిపోయేది మాత్రం పౌరులే. రెండు దేశాలు పౌరులను పట్టించుకోవడం లేదు. అవి పేరు, ప్రతిష్టకే ప్రాముఖ్యత ఇస్తున్నాయి. ఏమైనా నగరాలపై దాడి చేయటం రెండిటికి మంచిది కాదు. వాటిని పునర్నిర్మించటం ఎంత వ్యయమో, ఎంత ప్రయాసనో అర్ధం కావడం లేదు. ఏదయినా కూల్చడం చాలా సులభమైన పని. నిర్మించడం చాలా కష్టం. ఆ కూలిన భవంతులే కాకుండ ఎంత నష్టము జరిగిందో అంతు చిక్కడం లేదు. కేవలం పౌరులు మరణించారు, చిన్నారులు మరణించారు అని ప్రకటనలు వస్తున్నాయి అంతే కాని నష్టం భారీగానే ఉంటుంది. ఇటీవల రష్యా, ఉక్రైన్ లోని చెర్నివ్ నగరం పై దాడి చేసింది. భారీ నష్టమే జరిగింది. చెర్నివ్ అందమైన ప్రదేశం ఎనిమిది అంతస్తుల భవనం పై రష్యా దాడి చేసింది. ఆ దాడిలో పౌరుల మరణాలే వస్తున్నాయి కాని,మిగతా కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తున్నారో, వారి సాధక, బాధకాలు ఎవరికీ తెలుసు. పౌర సంక్షేమమే మా లక్ష్యం అని అటు రష్యా కాని ఇటు ఉక్రైన్ కాని చెప్పటం లేదు. వాటి దృష్టి అంతా ఎంత మేరకు నష్టం జరిగింది అని ఆలోచిస్తున్నాయి కాని దేశ భద్రత గురించి పట్టించుకోవడం లేదు. ఏదో ఒకటి తగ్గాలి. ఇప్పుడు ఉక్రైన్ విషయమే తీసుకుందాం అది 'నాటో 'లో చేరకపోయి ఉంటే యుద్ధమే వచ్చేది కాదు. దాని భద్రత, రక్షణ రష్యా చూసుకునేది. ఆ విధంగా ఉక్రైన్, రష్యాకు చెప్పి ఉంటే బాగుండేది. ఇప్పుడు అది నాటో లో చేరింది తెలియదు, చేరనిది తెలియదు. కేవలం ప్రకటన మాత్రమే వచ్చింది.అగ్ర దేశం రెండిటిని సమావేశ పరచి సయోధ్య చేసి ఉంటే బాగుండేది. ఒక విధంగా ఉక్రైన్ కు అమెరికా మద్దతు ఇవ్వటం, ఉక్రైన్ చెలరేగడం విశ్వాన్ని భయ కంపితులు చేసింది. అప్పుడైనా ఐక్యరాజ్య సమితి యుద్ధం వలదు అని వారించి ఉంటే సరి పోయేది. ఐక్యరాజ్య సమితి చర్యలు ఫలించక పోవడం, ఉక్రైన్ కు అమెరికా మద్దతు ఇవ్వటం, సహాయ సహకారాలు అందివ్వటం చక చక జరిగిపోయాయి. ఇప్పటికే రెండు దేశాలలో తీవ్ర నష్టం జరిగింది. ఉక్రైన్ చిన్న దేశం అయినా రాజకీ రావడం మేలు. అలాగే రష్యా పెద్ద మనసు చేసుకుని

యుద్ధం ఆపితే మేలు. ఈ రెండిటిని కలపడానికి భారత్ సిద్ధంగా ఉంది. ఇది జటిలమైన సమస్య అయినా రెండు ఒకే సారి సంసిద్ధత తెలియ చేయాలి. పౌరుషాలు, పట్టింపులకు పోకూడదు. మాదే పై చేయి అని ప్రకటనలు చేయరాదు.అప్పుడే రాజీ కి మార్గం సగమం అవుతుంది. అమెరికా కూడ శాంతికి ప్రయత్నం చేయాలి. ఇక దాడులు చేసుకోము అని రెండు దేశాలు ఒక శాంతి వాతావరణం లో ప్రకటనలు చేయాలి. ఒకరి పై ఒకరు దాడులు చేయకుంటే యుద్ధం సద్దు మునిగినట్లే. ఇక్కడ ఇవి రెండు నైతికత, చిత్తశుద్ధి ప్రదర్శించాలి. దాడులు, ప్రతి దాడులు చేసుకుంటూ పోతే అసలు ప్రజలు హర్షించరు. ఇప్పటికే అందమైన నగరాలు, వివిధ ఉద్యానవనాలు శిదిల రూపంలో దర్శనమిస్తున్నాయి. రష్యా మౌనంగా ఉందని ఉక్రైన్, ఉక్రైన్ మౌనంగా ఉందని రష్యా దాడులు చేయరాదు.యుద్ధం ఆగాలి అంటే ఇక మేము దాడులు చేసుకోము అని ప్రకటన చేయాలి. అప్పుడే శాంతి పరిఢ విల్లుతుంది. ఇక ఎంత యుద్ధం చేసిన ఇంతే కదా ఏమైనా ఫలితం వచ్చిందా ఎక్కడ చూసినా మోడు వారిన భవంతులు, శవాలు, ఆర్త నాదాలు ఇవే కనపడుతున్నాయి. ఇక దాడులు అపక పోతే మాత్రం యుద్ధం ఎన్నేళ్ళు అయినా కొనసాగుతూనే ఉంటుంది.



ఇది విశ్వానికి మంచిది కాదు. వీటి యుద్ధం చూసే ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం ముదిరింది. శాంతికి ప్రయత్నం చేసి ఉంటే అవి కూడ శాంతి మార్గంలో పయనించి ఉండేవి. యుద్ధం ఒక దేశానికి ప్రేరణ కాకూడదు.యుద్ధం ఆగిపోవడం, శాంతి కోరుకోవడం, చర్చల ద్వారా సమస్య పరిష్కరించు కోవడం దేశాలకు ఆదర్శం కావాలి. కనుక యే దేశం మరొక దేశం పై దాడులు చేయకపోవడమే శ్రేయస్కరం. ఇక్కడ దేశాలు భారత్ ను ఆదర్శ0గా తీసుకోవాలి. చైనా, భారత్ ను ఎంత కవ్వించిన, అరుణాచల్ ప్రదేశ్ మాదే అని, అక్కడ పేర్లు పెట్టినా ఎందుకు భారత్ మిన్న కుండిందో తెలుసుకోవాలి. భారత్ యుద్ధం చేయలేక కాదు. పౌరుల సంక్షేమం చూసుకుంటుంది. యుద్ధం వస్తే భారీ నష్టం జరుగుతుంది అని భారత్ కు తెలుసు. అందుకే హెచ్చరించి సంయమనం పాటిస్తుంది. అటువంటి సంయమనం అన్ని దేశాలు అలవర్చుకోవాలి. అప్పుడే ప్రపంచం బాగుంటుంది. దేశాలు సహకరించుకుంటే యుద్ధం అనే మాటే వినపడదు. దాడులు కనపడవు అదే మనం కోరుకోవాలి.

## అసామాన్యులకు తప్పని అవమానాలు

పరాయి పాలన, స్వాతంత్ర్యం పోరాటంతో విముక్తి, రద్దయిన రాచరిక సంస్థానాలు, ప్రజాస్వామ్య పరిపాలన మొదల్కైన తర్వాత భవిష్యత్తు తరం జీవితపు వారసత్వం బాగుండాలని బలిదానాలు చేసిన అల్లూరి సీతారామరాజు లాంటి అనేక మంది త్యాగధనులే కాకుండా రెండు తరాల ముందున్న మహాత్మాగాంధీ, మొదలుకొని నేటితరం పి.వి నరసింహరావు, రాజశేఖర రెడ్డి, మరియు ఎన్టీ రామారావు గారి వరకు వ్యక్తిగత విమర్శలకు వ్యక్తిత్వ హననానికి గురైనవాళ్ళే. వారి జయంతుల, వర్ధంతుల సందర్భంలో పొగిడేవాళ్ళు కొందరైతే, తెగిడేవాళ్ళు కొందరు. ఒకనాటి నాయకుల నిస్వార్థం, నిరుపమాన త్యాగాలు మన ముందుతరం వరకు పూజలందుకున్నాయి. వారి కీర్తిని సోపానంగా చేసుకుని అధికారమే పరమావధిగా కొనసాగుతున్న నేటితరం కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల రాజకీయ నాయకత్వాలు వాక్ స్వాతంత్ర్యం పేరుతో నాటి నాయకుల దేశభక్తిని, చిత్తశుద్ధిని శంకిస్తూ, కొన్ని సందర్భాల్లో వారి మరణాన్ని సైతం నేడు చులకన చేసి మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యపరుస్తుంది. మంచి చెడుల మధ్యనున్న సరళరేఖ చెరిగిపోయి వారి సేవానిరతి మంచో చెడో తెలియని కన్ఫ్యూజన్ అయింది. వారి వ్యక్తిగత జీవితాల్లోకి జొరబడి విమర్శిస్తున్నవారున్నారు. ఈ దేశ లో పాలనాపరమ్కైన నిర్ణయాల వల్ల తమ ఉనికికి కలిగిన ఇబ్బందితో కొన్ని శక్తులు వ్యక్తిగత ద్వేషాన్ని పెంచుకుని నాడు మహాత్మా గాంధీని, అధికారంలో ఉన్నప్పుడే ఇందిరా గాంధీని, రాజీవ్ గాంధీ ని కూడా హతమార్చడం జరిగింది. నాయకుని వ్యక్తిగత ఇమేజ్‌తోనే ప్రభుత్వాలను పార్టీలను నడపాలనుకునే నేటితరం నాయకులు పాతతరం నాయకుల చరిత్రల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నారు. వారి దేశభక్తిని త్యాగాల స్ఫూర్తిని నేటితరంవారికి తెలిపేందుకు ఇష్టపడడంలేదు. బిటిష్ పాలకుల చెర నుండి విముక్తి చేసి నవభారత నిర్మాణంకోసం ఈ పాలనా వ్యవస్థల్లో మార్పులతో తీసుకొన్న కొన్ని అసంబద్ధ నిర్ణయాలకు కొంతమంది ఆనాటి నాయకులు బాధ్యులు కావచ్చు. కానీ వారి పరిపాలనా విధానాన్ని మొత్తాన్ని నేడు తప్పుపట్టడం సహేతుకం కాదు. మనఏలికలో రవ్వంతగా ఉన్న సమస్యలన్నీ పరుల ఏలికలో కొండంతలుగా అభివర్ణిస్తాం. 7వ థ కం తర్వాత భిన్నమ్కైన కూటములుగా ఏర్పడ్డ పార్టీలు భిన్నమ్కైన పాలన చేసిన తర్వాత కూడా ఈదేశం ఇలా ఉండడానికి కారణం నాటితరం నాయకుల పాలనా తీరే అని తప్పుపట్టడం అప్రస్తుతం. పూర్తి మెజారిటీతో ఇప్పటికే ఎన్నోసార్లు రాజ్యాంగ సవరణ కూడా చేసుకున్న తర్వాత తమ పాలనా పరమ్కైన లొసుగులను ముందుతరం నాయకులపై నెట్టేందుకు చూడడమంటే మన పరిపాలనా సామర్థ్యం తగ్గడమే. స్వాతంత్ర్య పోరాటంలోను, రాజ్యాంగపరమ్కైన నవభారత నిర్మాణంలోను నాటి కాంగ్రెస్ నాయకుల నిర్ణయాత్మకమ్కైన పాత్ర మరువలేనిదే. 50 సంవత్సరాల క్రితం పాలించిన నాయకులకు ముడిపెడుతూ ప్రస్తుతం తామే అధికారంలో ఉన్నామనే విషయాన్ని మరచిపోతూ ఈ దేశానికి కీర్తిగడించిపెట్టిన పాతతరం నాయకులను కూడా వాదాల్లోకి, వివాదాల్లోకి లాగుతూ, వారి తప్పొప్పులను ఎత్తిచూపుతూ ప్రజల హృదయాల్లో కొలువ్కై ఉన్న వారిపై విచిత్రమ్కైన కథలల్లి తామే గొప్ప నాయకులుగా ఎదగాలకుంటే తెరమీద ఉన్నంతసేపే, నేటి సంస్కృతిలో క్షణకాలంలోనే ప్రజల మనసులకు దూరమ్కై దూషణలకు గురౌతారన్న విషయాన్ని విజ్ఞులకు తెలియజెప్పడానికి మళ్ళీ ఏ వివేకానందుడో, రామకృష్ణ పరమహంసనో రానవసరం లేదనుకుందాం!

–జోస్యుల వేణుగోపాల్, 9440436806

# ఎన్నికల్లో మద్యం డబ్బే హవా?

■ ప్రజాస్వామ్య విలువలు మత్తులో ■ ఆంక్షలు తుంగలో తొక్కి యదేచ్చగా రవాణా ■ షెడ్యూల్ కు ముందే 4,500 కోట్ల నగదు స్వాధీనం ■ అయినప్పటికీ ఏమాత్రం జంకని రాజకీయ పార్టీలు ■ నిరంతరం పోలీసులు పర్యవేక్షించినా పట్టించుకోని నేతలు ■ మద్యం డబ్బుతో రాజ్యాంగ విలువలు కనుమరుగు ■ ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకం

విద్య వెంకట్,
తెలంగాణ బ్యూరో 9391618181

(నిన్నటి తరువాయి)

అదే విధంగా మహారాష్ట్రలో 431.3 కోట్లు, పంజాబ్‌లో 311.8 కోట్లు పట్టుబడింది. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లధక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లోనూ భారీగానే సొత్తును సీజ్ చేశారు ఎన్నికల అధికారులు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125.97 కోట్ల విలువజేసే సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొంటూ ఆ వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న మొత్తంలో 32.15 కోట్ల నగదు, 19.72 కోట్ల విలువైన



లిక్కర్, 4.06 కోట్ల విలువైన డ్రగ్స్, 57.14 కోట్ల విలువైన ప్రెషస్ మెటల్స్, 12.89 కోట్ల విలువైన ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు, రాష్ట్ర వ్యాప్తంగా చెక్‌పోస్టులు, పటిష్టమైన నిఘా, అధికారులు, పోలీసులు నిరంతరాయంగా గస్తీకాయడంతోపాటు పౌరుల భాగస్వామ్యం, సాంకేతిక సహకారం వల్లే ఈ సొత్తును స్వాధీనం చేసుకోగలిగామన్నారు ముఖేష్‌కుమార్. ఇక తెలంగాణ రాష్ట్రంలో సైతం ముందుగానే మద్యం నిల్వలు చేసుకుంటున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గతంలో మరెన్నో లేని విధంగా మద్యాన్ని పారించి ఓటర్లను మత్తులో ముంచి ఓట్లు వేయించుకున్నారు అన్న అపవాద మూట కట్టుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో వేలాది కాటన్లకొద్దీ మద్యం తనిఖీల్లో దొరికినప్పటికీ తమకేమీ పట్టనట్లు వ్యవహరించి వేలాది కోట్ల రూపాయల మద్యం వదిలేసిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ దాదాపు అన్ని రాజకీయ పార్టీలు మద్యం పాలించడంలో డబ్బులు పంచడంలో తామేమి తక్కువ కాదన్నట్లు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటినుండి మద్యం కొనుగోలు చేసి గోదాముల్లో భద్ర పరిచి పంపకాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్యం అంటే విలువైన ఓటును డబ్బుకు మద్యంకు అమ్ముకున్నంత కాలం ప్రజాస్వామ్యానికి మనగడే ఉండదని కొన్ని స్వచ్ఛంద సంస్థలు ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ వారు ఒక చెవిన వింటూ మరొక చెవిన వదిలిన చందంగా వ్యవహరించడంతో ఎన్నికల్లో మద్యాన్ని నివారించలేకపోవడం అన్న విషయం స్పష్టమవుతుంది. ఏది ఏమైనా ప్రజాస్వామ్య దేశంలో ఎవరికి వారు ఎన్నికల సందర్భంగా మద్యంకు దూరంగా ఉంటే నిజమైన ప్రజాస్వామ్యం ఫడ్వరిల్లుతదని చెప్పక తప్పదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిపై కేసు నమోదు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: భువనగిరి లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఆయనపై భూకబ్జా ఆరోపణలు వచ్చాయి.

దీంతో ఈ నెల 13వ తేదీన కోర్టు ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి రాగన్నగూడలోని తన 200 గజాల ఫ్లాట్ కబ్జా చేశారని రాధిక అనే మహిళ ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై 447, 427, 506 సెక్షన్ల కింద ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై సీఐ మాట్లాడుతూ... ప్లాటును కిరణ్ కుమార్ రెడ్డి 2003లోనే కొనుగోలు చేసినట్లుగా డాక్యుమెంట్లు ఉన్నాయన్నారు. రాధిక వద్ద 2015లో ప్లాట్ కొనుగోలు చేసినట్లుగా పత్రాలు ఉన్నట్లు తెలిపారు. ఇద్దరి డాక్యుమెంట్లను తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆదిభట్ల పోలీసులు తెలిపారు.

## మరికొన్ని రోజుల్లోనే కేసీఆర్ ఇంట్లోని మరికొందరు జైలుకు

### రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని రోజుల్లో కేసీఆర్ ఇంట్లోని కొందరు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. శుక్రవారం నంగునూర్ మండలం కోనాయిపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచారంలో మాట్లాడుతూ... 1985లో కేసీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి సిద్దిపేటలో ఈ నాలుగు దశాబ్దాలుగా కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరరావు అని అంటారని... కానీ నంగునూర్‌లో ఒక్క చెరువులో నీళ్లు లేవన్నారు.

తాను దుబ్బాకలో ఓడిపోయానని చెబుతారని... మరి ఈ రఘునందన్ రావు ఇక్కడ ఓడిపోవడం ఎంత నిజమో.. కామారెడ్డిలో కేసీఆర్‌ను బీజేపీ వాళ్లు ఓడించింది అంతే నిజమని చురక అంటించారు. ఈ ఎన్నికలు కవితను తీహార్ జైలు నుంచి బయటకు తీసుకువచ్చే ఎన్నికలు కాదని స్పష్టం చేశారు. అసలు తెలంగాణలో ఆడవాళ్లు లిక్కర్ దందా నడపరని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు గేటుపై నిలుచున్నారని, ఆయన కాంగ్రెస్‌లోకి వెళతారా? లేక అందులోనే (బీఆర్ఎస్) ఉంటారా మాత్రం తెలియదని ఎద్దేవా చేశారు.



# వచ్చే ఐదేళ్లలో ప్రపంచ శక్తిగా భారత్

● ఉగ్రవాదులను పెంచి పంపించే పాక్‌ను ఢీకొనాలి ● ప్రస్తుత తరుణంలో బలమైన, స్థిర ప్రభుత్వం అవసరం ● ఎన్నో దేశాలకు భారత్ నుంచే ఆయుధాల సరఫరా ● పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం నాది ● ప్రజలు తిరస్కరిస్తున్నా పదే పదే వస్తున్న వారిని ఏంచేయాలి ● రాహుల్, అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని మోడీ విసుర్లు ● మధ్యప్రదేశ్‌లో సుడిగాలి పర్యటన చేస్తున్న ప్రధాని

భోపాల్: ప్రస్తుతం కొనసాగుతోన్న లోక్సభ ఎన్నికలు వచ్చే ఐదేళ్లలో భారత్ను ప్రపంచ శక్తిగా మారుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ) పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే బలమైన, స్థిర ప్రభుత్వం అవసరమని ఉద్ఘాటించారు. మధ్యప్రదేశ్లోని దమోహ్లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, దేశ రక్షణ వ్యవస్థను బలహీనపరిచిందని ఆరోపించారు. రక్షణ రంగంలో దేశం స్వావలంబన కోసం భాజపా ప్రభుత్వం కృషిచేస్తోంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను భారత్ సరఫరా చేస్తోంది. ఫిలిప్పీన్స్కు బ్రహ్మోస్ సూపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణలు ఎగుమతి చేస్తోంది అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాకిస్థాన్ను ఉద్దేశిస్తూ మాట్లాడిన ఆయన.. ఉగ్రవాదులను సరఫరా చేసే పొరుగుదేశం, నేడు పిండి కోసం పాట్లు పడుతోందని విమర్శించారు. ఫ్రాన్స్ తయారుచేసిన రఫేల్ యుద్ధ విమానాలు భారత్కు రావడం విపక్ష పార్టీకి ఇష్టం లేదని కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే పేదలకు ఉచితంగా రేషన్ అందించే కార్యక్రమాన్ని మరో ఐదేళ్లు పొడిగించామన్నారు. దీనిద్వారా దాదావు 80 కోట్ల మంది లబ్ధి పొందుతారని అన్నారు.

రామజన్మభూమి-బాబ్రి మసీదు కేసులో కక్షిదారుగా ఉన్న ఇక్బాల్ అన్సారీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఆహ్వానాన్ని ఆయన అంగీకరించడం గొప్ప విషయమన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ ఆ కార్యక్రమానికి దూరంగా ఉండటంపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. గత ఎలక్షన్లలో ప్రజలు వారిని తిరస్కరించినా.. వారు మళ్లీ తమకు ఓటు వేయాలంటూ ప్రజల ముందుకు వస్తున్నారంటూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పై ప్రధాని నరేంద్ర మోదీ పలు వ్యాఖ్యలు చేశారు. . యూపీలోని అమ్రోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు బీజేపీపై దాడి చేసి.. బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపుల బుట్టను మోస్తున్నాయని మోదీ ఆరోపించారు. ప్రజలు తమ పార్టీవైపే ఉన్నారంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పై మోదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ అయ్యిందని, అదేవిధంగా తమతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధికంగా సీట్లు గెలుచుకుంటామని ఆయన అన్నారు. అయితే, యూపీలో మొత్తం 63 స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇటు కాంగ్రెస్ పార్టీ 17 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే, గత పార్లమెంటు ఎలక్షన్లలో కూడా సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. అయితే, ఎక్కువ సీట్లు సాధించలేకపోయాయి. ప్రస్తుత యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ కూడా ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్స్ అనంతరం ఆయనను ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

# బీజేపీ గ్రాఫ్ పడిపోయింది



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ పడిపోవడంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్రమోడీలకు నిద్ర పట్టడం లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని చెప్పారు. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. డూప్లికేట్ బీజేపీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలని సెటైర్లు గుప్పించారు. ఇప్పుడు వస్తున్న సినిమాల్లో పస లేదని చెప్పారు. కేసీఆర్ కామెంట్లపై జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు తాము బయటకి తీస్తామన్నారు. రేవంత్ రెడ్డి తోపు, భట్టి విక్రమార్క ఇంకో రకం తోపు, ఉత్తమ్ బ్రిలియంట్, కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ తోపే.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుక చౌదరి, జీవన్ రెడ్డి, వీహెచ్ తోపులు... పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తోపులేనని అన్నారు. కాంగ్రెస్‌లో అందరూ తోపులేనని చెప్పారు. కేసీఆర్ ఏం చేసినా తమకు ఏం కాదన్నారు. బీఆర్ఎస్‌లో ముగ్గురు, బీజేపీలో ఇద్దరు మాత్రమే లీడర్లని చెప్పారు. కాంగ్రెస్‌లో లీడర్లకు కొదవ లేదని జగ్గారెడ్డి తెలిపారు.

# నా భారత్‌కు సుపుత్రుడు మోడీ

● నా భారత్ మోడీకి ఎందుకు ఓటు వేయాలంటే..
● ఇవన్నీ చెప్పిన ఈటల రాజేందర్
● నరేంద్ర మోడీ హయాంలో బాంబు పేలుళ్లు లేవన్న ఈటల
● లాల్‌చౌక్‌లో జాతీయ జెండా ఎగురవేయడానికి ప్రాణాలు
● నా భారత్ అంటూ మోదీ ఎన్నో చేశారని ఈటల చిట్టా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీకి ఎందుకు ఓటు వేయాలో మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ వివరించారు. మోదీని మూడోసారి ఎందుకు గెలిపించాలి? పదేళ్లలో ఏం చేశారు? అని ఎన్టీవీ క్వశ్చన్ అవర్లో ప్రశ్నించగా ఆయన స్పందించారు. మోదీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మోదీ పదేళ్ల పాలనలో లుంబినీ పార్క్, గోకుల్ చాట్, దిల్సుఖ్ నగర్ పేలుళ్లు లేవని.. ఎగిరిపడ్డ మాంసం ముద్దలు లేవని రక్తం మరకలు లేవని.. సియాచిన్ మంచుకొండల్లో సైనికుల మృతదేహాలు ఉండటం లేదని, లాల్చౌక్లో జాతీయ జెండా ఎగురవేయడానికి ప్రాణాలు వదిలేయాల్సిన అవసరం లేదన్నారు. మోదీ హయాంలో 'నా భారత్' ప్రపంచ చిత్రపటంలో చేరిందన్నారు. మోదీకి ఒకప్పుడు వీసాను నిరాకరించిన అమెరికా ఇప్పుడు ఆయన అమెరికా సెనేట్లో మాట్లాడితే అందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టే స్థాయికి 'నా భారత్' ఎదిగిందని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా మేం భారతీయులమని చెప్పుకునే స్థితికి 'నా భారత్' ఎదిగిందన్నారు. ఈ పదేళ్లలో 'నా భారత్'లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.

ఇలాంటి ఎన్నోకారణాల వల్ల మోదీనే గెలిపించుకోవాల్సి ఉందన్నారు. మెజార్టీ భారతీయుల కల రామమందిరాన్ని నిర్మించారని అందుకు మోదీకి ఓటేయాలన్నారు. గతంలో ప్రపంచంలో బలమైన రాజకీయ నాయకుడు అంటే బ్రిటన్ ప్రధాని లేదా అమెరికా అధ్యక్షుడు గుర్తుకు వచ్చేవారన్నారు. కానీ ఇప్పుడు భారత ప్రధాని మోదీ కూడా గుర్తుకు వస్తున్నారన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి 3 స్థానానికి పునాది వేసింది మోదీయే అన్నారు.

రష్యా-ఉకయిన్ యుద్ధం జరుగుతుంటే దానిని ఆపించి మన పిల్లలను తీసుకువచ్చే స్థాయికి ఎదిగామన్నారు. అంతేకాదు, మోదీగారు ఈ యుద్ధానికి పరిష్కారం చూపండని ఆ దేశాలు మన వద్దకు వచ్చాయని గుర్తు చేశారు. కరోనా సమయంలో తక్కువ సమయంలో వ్యాక్సీన్ ఉత్పత్తి చేసే స్థాయికి 'నా భారత్' ఎదిగిందన్నారు. అందరికీ ఉచిత వ్యాక్సీన్, ఉచిత రేషన్ ఇస్తున్నామన్నారు.

**ఫోన్ ట్యాపింగ్పై స్పందించిన ఈటల;** ఫోన్ ట్యాపింగ్పై సమగ్ర విచారణ జరగాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. 2015 నుంచే ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. తాను తెలంగాణ రాష్ట్రానికి లోకల్ నాయకుడినన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లలో గెలిచేది లేదు ముదిరాజ్లను మంత్రిగా చేసేది లేదని ఎద్దేవా చేశారు.

# నా చివరి శ్వాస బిజెపియే

● చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తా... పార్టీయే నాకు ఊపిరి ● నామినేషన్ వేసిన తర్వాత కిషన్ రెడ్డి.. సికింద్రాబాద్ నుంచి తనకు మరోసారి అవకాశమివ్వాలని విజ్ఞప్తి ● తెలంగాణలో అన్ని పార్టీల కంటే బీజేపీయే ఎక్కువ సీట్లు గెలుస్తుందని ధీమా ● కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శ ● బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావన్న కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపియే తన చివరి శ్వాస అని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తన చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తానని పార్టీయే తన ఊపిరి అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నుంచి తనకు మరోసారి అవకాశమివ్వాలని కోరారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందన్నారు.

బీఆర్ఎస్కు కనీసం డిపాజిట్లు రావన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ క్రియాశీల కార్యకర్తగా ప్రారంభమైన జి కిషన్ రెడ్డి జీవితం అంచలంచలుగా ఎదిగి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదగారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే కిషన్ రెడ్డి లాంటి నాయకులు భారతీయ జనతా పార్టీలో ఎందరో ఉన్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందరికీ అందుబాటులో ఉండే జి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

నామినేషన్ దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు: శుక్రవారం పలువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ తరఫున ఆయన కుటుంబ సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి మజ్లిస్ అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్ కర్నూల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఖమ్మం బీజేపీ అభ్యర్థిగా వినోద్ కుమార్, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భువనగిరి బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

# బీసీ బిల్లుకు మద్దతు ప్రకటించాలి

● అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి ● బీసీ వ్యతిరేకులకు ఈ లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు ● 85 కుల, 36 బీసీ , 18 బీసీ ఉద్యోగుల సంఘాల సమావేశంలో ఆర్. కృష్ణయ్య హెచ్చరిక



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీలను ఇంకెత కాలం మోసం చేస్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాజకీయ పార్టీల పై ధ్వజమెత్తారు. రాజ్యాంగ ఫలాలను అందించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ తదితర అన్ని పార్టీలు బీసీలకు రాజ్యాంగబద్దమైన హక్కులు కల్పిస్తామని, బీసి బిల్లు పెడతామని, బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు 85 బిసి కుల సంఘాలు, 36 బీసీ సంఘాలు, 18 బిసి ఉద్యోగ సంఘాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిపారు.సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీ అజీజ్ పాషా, సంఘం జాతీయ యువజన అధ్యక్షుడు గవ్వల భరత్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, కొండా దేవయ్య, గుజ్జ సత్యం, వెంకన్న, శీలం పల్లి రమేష్, శ్రీనివాస్, యాదగిరి, నీలం వెంకటేశ్, రామకృష్ణ, ఉదయ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు జరుగు తున్న అన్యాయాలపై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేకత మార్చుకోవాలని బీసీలకు ఏ రంగంలో కూడా ప్రజాస్వామిక విద్య, ఉద్యోగ, ఆర్థిక వాటా ఇవ్వలేదన్నారు. అలాగే రాజకీయ, పారిశ్రామిక జనాభా ప్రకారం వాటా ఇవ్వడం లేదు. 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం చేశాడు. ఇప్పటికీ కూడా న్యాయం చేయాలని ఆలోచించడం లేదు. అణిచివేత, బేపిడీ, పీడన, వినక అన్యాయం, బానిసత్వదు వ్యతిరేకంగా మానవ జాతి తిరుగుబాట్లు జరుగుతున్న చరిత్రను మనం చూస్తున్నాం: భారతదేశంలో అనేక సింటిమెంట్లతో ఇంకా ప్రజలను తప్పుదారి పట్టించడం, మధ్య పడుతామన ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని దృఢ నిర్ణయం చేయడానికి జాతీయ పార్టీలు ముందుకు రావాలని ముఖ్యంగా బీజేపీ పార్టీ రావాలని ఆర్ కృష్ణయ్య కోరారు.

ప్రధానమంత్రి ఒక్క బీసీ కులానికి చెందిన వారై యుండి కూడా బీసీల అభివృద్ధికి ఒక చిన్న డిమాండ్ కూడా. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనక పోవడం దేశంలోని 70 కోట్ల మంది బీసీలు జీర్ణించుకోలేక పోయారని విమర్శించారు. 76 సంవత్సరాల తర్వాత దీనంలో 70 కోట్ల మంది బీసీ ప్రబల వాటా బీసీలకు ఇవ్వరా? ఇది ప్రజాస్వామ్య దేశం బీసీలు బిచ్చగాళ్లు కాదు వాటాదారులు వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదు. అదిమి న్యాయం. భరతమాత ముద్దుబిడ్డలం అందరికి సమన్యాయం పాటించాలని కోరారు. బీసీలకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ బి.సి.ల అనటాల వైఖరి అవలంబించి, బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించాలి.

బీసీలకు జాతీయ స్థాయిలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేస్తామని, స్కాలర్షిప్ పథకం అమలు పడతామని, ప్రత్యేక మంత్రత్వ శాఖ కేంద్రం లో పెట్టి ఏటా రెండు లక్షల కోట్ల బడ్జెట్ బీసీల అభివృద్ధికి కేటాయిస్తామని ప్రకటించాలి. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎన్ని రోజులు పెంటిమెంటుతో రాముని బొమ్మని చూపి బీసీలను మోసం చేసి చర్యలకు పాల్పడరాదని, మెజార్టీ ప్రజలైన బీసీలను అభివృద్ధి చేస్తేనే భారతదేశం అగ్ర దేశంగా రూపుదిద్దుతుందని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న బీసీ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆర్. కృష్ణయ్య కోరారు. ఈ లోకసభ ఎన్నికల్లో బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదని కృష్ణయ్య హెచ్చరించారు.

# చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

● మోడీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు నిధులు ● ప్రపంచమే మోడీ వైపు చూస్తుంది
● క్రిస్టియన్, ముస్లింలు సైతం బిజెపికి ఓట్లు వేయాలి
● రెండు సీట్ల నుండి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో అధికారంలోకి బిజెపి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని బిజెపి మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కాంక్షిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ మాట్లాడుతూ 1982లో రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ రెండుసార్లు అధికారాన్ని కైవసం చేసుకుని దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మన దేశ ప్రజలు ప్రపంచం వైపు చూస్తుంటే ప్రపంచమంతా మోడీ వైపు చూస్తుందని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో రెండవ స్థాయిలో నిలిపిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందన్నారు.

త్రిబుల్ తలాఖ్, కాశ్మీర్ కు రాష్ట్ర హోదా, మహిళా బిల్లు ఆమోదం లాంటి ప్రయోగాత్మక నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజాస్వామ్య చరిత్రలో కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి లక్షలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన ఘనత ఇండియా ప్రభుత్వానిదేనన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో ప్రజలను ఆదుకొని నిరుపేదలకు ఇప్పటికీ కోట్లాదిమందికి ఉచితంగా రేషన్ బియ్యం అందజేసి నిరుపేదల ఆకలిని తీర్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదేనన్నారు. ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా చిన్నమనేని స్రవంతి విజ్ఞప్తి చేశారు.

# పార్టీయే నా ఊపిరి

● చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తా.
● నామినేషన్ వేసిన అనంతరం కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తన చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తానని... పార్టీయే తన ఊపిరి అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సికింద్రాబాద్ నుంచి తనకు మరోసారి అవకాశమివ్వాలని కోరారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందన్నారు. బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్లు రావన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

# హిందువులపై దాడిని సహించం

● ఏప్రిల్ 23న వీర హనుమాన్ విజయ యాత్ర ● హిందూ శక్తి ప్రదర్శన యాత్రలో లక్షలాదిగా పాల్గొనాలని పిలుపు ● రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువుకు హనుమాన్ జయంతి ఆహ్వానం
● చెంగిచెర్లలో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన బాధితులపైనే కేసులు నమోదు చేయడం అప్రజాస్వామ్యం
● దోషులను వదిలి బాధితులపై కేసులు పెడుతుంటే.. ● రజాకారుల పాలన గుర్తుకు వస్తోంది




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హిందువులపై దాడులు పెరిగిపోయాయని.. దాడులు, దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోము అని భజరంగ్ దళ్ హెచ్చరించింది. రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యం కల్పిస్తూ.. ముస్లిం సంతుష్టికరణకు పాల్పడుతున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆందోళన వ్యక్తం చేసింది.మతమార్పిడి, లవ్ జిహాద్, దేవాలయాల భూముల కబ్జా, గోహత్య వంటి అనేక హిందూ వ్యతిరేక కార్యక్రమాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేసింది. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బజరంగ్ దళ్ విలేకరుల సమావేశం నిర్వహించింది. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ శివరాములు గారు మాట్లాడారు. అంతకుముందు హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర వాల్ పోస్టర్, కరపత్రం ఆవిష్కరించారు. ఏప్రిల్ 23న భాగ్యనగర్ లో భారీ ఎత్తున హనుమాన్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీలో దాదావు మూడు లక్షల మంది బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొని హిందూ శక్తి ప్రదర్శన నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు నగరంలోని హిందువులంతా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి హిందువు హనుమాన్ జయంతి మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించారు. భాగ్యనగరం శివారు ప్రాంతంలోని చెంగిచెర్ల పిట్టల బస్తీలో గిరిజనులపై ముస్లిం మూకల దాడిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన బాధితులపైనే పోలీసులు దాడి చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చీకటి అధ్యయనం అన్నారు. అన్ని మతాలకు సమానమని చెప్పుకునే భాగ్యనగరం నడిబొట్టున చంటి బిడ్డను ఎత్తుకున్న యువకుడి పై జిహాదీ మూకలు దాడికి దిగడం అమానవీయ చర్య అన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు స్పందించకపోవడం చూస్తుంటే, తెలంగాణలో రాజాకార్ల రాజ్యం ప్రారంభమైందని రుజువు అవుతుందన్నారు. నగరం మొత్తం సీసీ కెమెరాలతో నింపేసి, చీమచిటుక్కుమన్నా నిందితులను, దోషులను కఠినంగా శిక్షిస్తామని చెప్పే పోలీసులు.. చార్మినార్ దగ్గర జరిగిన ఘటన, చెంగిచెర్ల ఘటనల పై ఇంకా నిందితులపై కేసులు నమోదు చేయకపోవడం హిందూ వ్యతిరేక చర్యా అని బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కొన్ని శక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని.. వాటికి తగిన రీతిలో జవాబు చెప్పేందుకు హిందూ సమాజం సిద్ధంగా ఉండాలని వారు సూచించారు. హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మించుకున్నామని ఇక నేడు రామరాజ్యం కోసం హిందూ సమాజం సంఘటితం కావలసిన అవసరం ఆసన్నమైందని పేర్కొన్నారు. సంఘటితమైతేనే హిందూ వ్యతిరేక శక్తులు తోక ముడుస్తాయని, లేదంటే వారి ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతాయని పేర్కొన్నారు.

బజరంగ్దళ్ చేపట్టే వీర హనుమాన్ విజయ యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని ప్రదర్శిద్దామని వారు పిలువునిచ్చారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి వీరేశలింగం , బజరంగ్దళ్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75.వ..జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించాలని తెలుగు దేశం పార్టీ శ్రేణులకు జె దశరథ్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా నారాచంద్రబాబు నాయుడు దేశంలో అనేక సంసకరణలు చేపట్టిన అభివృద్ధి చేసిన ఏ కైక ముఖ్య మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న చంద్రబాబును ఆనాటి ప్రపంచ ఆర్థిక సంఘం అధ్యక్షుడు బాబు సంస్కరణలను కొనియాడారని గుర్తు చేశారు. నాటి దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసిన ఏకైక నేత తెలిపారు. సమైక్య రాష్ట్రం లో ఆనాడు అనేక సార్లు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చిన వాటిని కూడా పక్కన పెట్టి, సమైక్య రాష్ట్రం కోసం చేసిన కృషిని నాటి ప్రధాన మంత్రులు పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పాయ్ తదితర నేతలు బాబును ఎన్నో సార్లు మెచ్చుకున్న సంఘటనలను ఈ సందర్భంగా గుర్తు చేసారు. నగర వ్యాప్తంగా నిర్వహించే వేడుకలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని దశరథ్ పిలుపునిచ్చారు.

# అనూహ్యదాడులు చేస్తున్న అన్నలు



## గెరిల్లా తరహాలో సరికొత్త వ్యూహాలు

## అణిచి వేస్తామంటున్న పోలీసులు

ఎన్నో ఏళ్లుగా చతికిల పడుతున్న ఉద్యమాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మావోయిస్టులు తమదైన శైలిలో పోరాటాలు చేస్తూనే ఉన్నారు. అడుగడుగున తమకు ఎదురవుతున్న ప్రతిఘటన, జరుగుతున్న ఎన్‌కౌంటర్లని దృష్టిలో ఉంచుకుని అనేక ముందస్తు వ్యూహాలను గెరిల్లా తరహాలో రూపొందించుకుని మరీ దాడులకు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో ఎన్‌కౌంటర్లకు ప్రతీకారం తీర్చుకునేలా అన్నలు చేస్తున్న దాడులలో జవాన్లు తమ ప్రాణాలను బలి ఇస్తున్నారు. బీజాపూర్ అడవుల్లో జరిగిన నక్సల్ ప్రతీకార దాడులలో దాదాపు 25 మంది జవాన్లు మరణించగా, ఎదురు కాల్పులలో నలుగురు మావోలు సైతం మరణించారు. ఈ క్రమంలో ఏ క్షణమైనా మరోదాడి జరిగే ఆస్కారం ఉందన్న ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరికలతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. నక్సల్స్‌ని ఎదుర్కొనేందుకు బలగాలను సిద్ధం చేశాయి. ఆంధ్ర, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులలో తీవ్ర స్థాయిలో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల నక్సల్ చెర చిక్కిన కమాండర్ విడుదల కావటంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

మావోయిస్టులు పక్కా పథకంతోనే భద్రతా బలగాలను ఉచ్చులోకి లాగి అత్యంత పాశవికంగా పొట్టనబెట్టుకున్నారు. మావోయిస్ట్ అగ్రనేత, మోస్ట్ వాంటెడ్ మద్వి హిడ్మా.. తారెమ్ అటవీ ప్రాంతంలో దాక్కున్నట్లు ఓ వుకారు సృష్టించి, భద్రతా దళాలను ట్రాప్ చేశారు. హిడ్మా ఆ ప్రాంతంలో ఉన్నాడని భావించిన భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి. అప్పటికే మాటు వేసిన మావోయిస్టులు భద్రతా సిబ్బందిపై మెరుపు దాడి చేశారు. తారెమ్ అటవీ ప్రాంతంలో మావోలు అక్షరం ఆకారంలో మోహరించారు. ఓవైపు నుంచి భద్రతా సిబ్బంది ప్రవేశించగానే.. మూడు వైపుల నుంచి బుల్లెట్ల వర్షం కురిపించారు. అభిమన్యుడు పద్మవ్యూహంలో చిక్కుకున్నట్టు మావోలు ఉచ్చులోకి తమ తెలియకుండానే చిక్కుకుపోయారు. ఊహించని ఆ దాడితో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే ఎదురు కాల్పులు ప్రారంభించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చాలా మంది జవాన్లు బుల్లెట్ గాయాలతో నేలకొరిగారు. మరికొందరు ప్రాణ భయంతో అడవుల్లోకి పారిపోయారు. బుల్లెట్ గాయాలతో పడి ఉన్న ఓ జవాన్కు చేతులు నరికి.. చిత్రహింసలకు గురిచేసి మావోలు హత్యచేసినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. అంతేకాదు గాయాలైన జవాన్లలో చాలా మంది కొన్ని గంటల ప్రాణాలతోనే ఉన్నారు. ఎక్కువ సేపు ఎదురుకాల్పులు జరగడంతో వారిని ఆస్పత్రికి తీసుకెళ్లడం కష్టమయింది. దీనికి తోడు ఎండ వల్ల డీహైడ్రేషన్కు గురై పలువురు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన జవాన్ల నుంచి ఆయుధాలు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు లాక్కొని మావోయిస్టులు అడవుల్లోకి పారిపోయారు. దాడికి మావోయిస్టులు భారీ సంఖ్యలో మారణాయుధాలు వాడినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. లైట్ మెషీన్ గన్స్, అండర్ బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్స్తో పాటు దేశీ రాకెట్స్ ఉపయోగించారని అన్నారు. లైట్ మెషీన్ గన్స్ వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరిగింది.



### ఉక్కుపాదం మోపినా తప్పని కూంబింగ్

ఉత్తర తెలంగాణ .. ఒకప్పుడు మావోయిస్టులకు అడ్డా.. తర్వాతి కాలంలో ప్రభుత్వాలు కూంబింగ్, ఇతర కార్యకలాపాల ద్వారా ఉక్కుపాదం మోపడంతో.. ఇక్కడ మావోయిస్టుల కదలికలుపూర్తిగా సద్దుమణిగాయి. దీంతో కొంత కాలంగా ఈ ప్రాంతం స్తబ్దుగా మారింది. అయితే ఇటీవలి కాలంలో అన్నల కదలికలు క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. మళ్లీ పట్టు కోసం మావోలు యత్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

గెరిల్లా యుద్ధ తంత్రాన్ని పక్కాగా పాటించిన మావోయిస్టు యాక్షన్ టీమ్ పథకం ప్రకారం వ్యవహరించిన తీరు ఇప్పుడు మన్యంలో చర్చనీయాంశంగా మారింది. అతి విశ్వాసంతో తోనే వెళ్లారని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. చత్తీస్గడ్ ప్రాంతంలో జరిగిన కాల్పులలో 25 మంది జవాన్లు మరణించడంతో ఉలిక్కి పడ్డ పరిసర రాష్ట్రాలు ప్రధానంగా అన్నలు పట్టుకోసం మళ్లీ ప్రయత్నిస్తున్న గోదావరి పరివాహక ప్రాంతా ల్లో నిఘా పెంచి . ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడపడుతున్నారు. ఇప్పటికే స్వయంగాడీజీపీ రంగంలోకి దిగి సమీక్షలు నిర్వహించడంతో పాటు... ప్రజాప్రతినిధులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేయటం గమనార్హం. దండకారణ్యంలో మావోయిస్టుయాక్షన్ టీంలు దిగాయన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు ఛత్తీస్ గడ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. వలస కూలీల మాటున మావోలు రాష్ట్రంలోకి వచ్చే అవకాశం కూడా లేకపోలేదన్న సమాచారంతోఏక్షణమైనా మావోల అలజడి సృష్టించే ఆస్కారం ఉందన్న వార్తలు వినిపిస్తుండటంతో ఆందోళన పెరిగింది . తాజాగా చత్తిస్గడ్ ఘటనలతో అన్ని రాష్ట్రాలలోని మావో ప్రభావిత ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహిస్తూ.. నకల్స్ కోసం గాలింపు ముమ్మరం చేశారు.ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు .. నక్సల్స్ సానుభూతి పరులను అదువులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

### కమాండర్ విడుదల

ఈ ఆపరేషన్లో పాల్గొన్న కోబ్రా కమాండర్ రాకేష్ సింగ్ను మావోయిస్టులు తమ చెరలో బంధీగా ఉంచుకున్నారు. తన తండ్రి నక్సల్స్ చెరలో బంధీగా ఉన్నాడని తెలిసి ఆయన కుమార్తె ఏడుస్తూ మా నాన్నని వదిలేయండి అంటూ విజ్ఞప్తి చేసింది. మా నాన్నను వదిలిపెట్టండి.. అంకుల్ ప్లీజ్.. అంటూ చిన్నారి చేసిన ప్రార్థన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.నాలుగు రోజుల నరాలు తెగే ఉత్కంఠకు తెరదించుతూ.. తమ చెరలో ఉన్న జవాన్ రాకేశ్వర్ సింగ్ మన్హాస్ను గురువారం సాయంత్రం ప్రజా కోర్టులో మావోయిస్టులు విడుదల చేయటంతో అంతా ఊపిరి పీల్లు చుకున్నారు.ఈ మారణ కాండకు వ్యూహరచన చేసినది మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్ జీఏ )ఒకటో బెటాలియన్ కమాండర్ గా వున్న హిడ్మా టీసీఓసీ లో భాగంగా ఈ రక్తపాత చర్యకు ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. అదే విధంగా ఏ మాత్రం దయ దాక్షిణ్యాలు లేకుండా ఒక ఇన్ స్పెక్టర్ ను తుపాకీ రీ లోడ్ చేసుకుంటుండగా దాడి చేసి కత్తులతో అతని చేతులను మావోలు నరికి వేయడం వారి క్రూరత్వానికి నిదర్శనం. ఈ అత్యంత భీతిగొల్పే, వొళ్ళుగగురోడ్పించే దాడిలో 400 మావోలు ఆదునాతన మైన ఆయుధాలు ఎల్ఎంజీ, ఐఈడీలను వినియోగించ డాన్ని బట్టి వారు టెక్నాలజీ ని వాడటం లో ఎంత ముందంజలో వున్నారో ఇట్టే ఊహించవచ్చు. ఏ మాత్రం ప్రాణభయం లేకుండా ఈ విధంగా ప్రాణాలకు తెగించి మరి మావోలు మన భద్రతా బలగాలపై ఇలాంటి భీకర దాడులకు పాల్పడుతున్నారు అంటే మున్ముందు వీరి దూకుడుకు మన జవాన్లు ముకుతాడు వేయకపోతే వారు మరింతగా పదే పదే పెట్రేగిపోయ్యే ప్రమాదం వుంది.

**సత్య ఎంవిఎస్, హైదరాబాద్**

### ఫలితాలిచ్చిన అంచనాలు



ప్రత్యేకంగా మావోయిస్టుల ఏరివేతకోసం ఏర్పాటుచేసిన వింగ్ గ్రేహౌండ్స్. మావోయిస్టుల ఆపరేషన్లలో దిట్టగా పేరొందిన గ్రేహౌండ్స్ తరహా విభాగాన్ని ఇతర మావోల ప్రభావిత రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినా.. ఆచరణలోకి రాలేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే గ్రేహౌండ్స్ విభాగాలున్నాయి. దీంతో.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలోనే గ్రేహౌండ్స్ కూంబింగ్ చేపట్టడం నిరర్విరామంగా జరుగుతూ వస్తోంది. మావోయిస్టుల కార్యకలాపాలు ఉధృతంగా ఉన్న ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు సాగాల ఆయా రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే నిర్ణయించారు . నాలుగు రాష్ట్రాల పోలీసు బలగాలతో సమన్వయం చేసుకొని.. ఆపరేషన్ చేపడితే.. మావోయిస్టులు సరిహద్దులు దాటినా.. సమస్య ఏమీ ఉండదని కో-ఆర్డినేషన్ టీమ్తో ఉమ్మడిగా కూంబింగ్ చేపడితే మావోయిస్టులపై పైచేయి సాధించొచ్చని నిఘా విభాగాల అధిపతులు అంచనా కొంత వరకు ఫలితాలనిచ్చిందనే చెప్పాలి. .

### గెరిల్లా వ్యూహ తంత్రం

గెరిల్లా వ్యూహ తంత్రంలో మూడు అంశాలు పాటించే మావోయిస్టులు

1. తమ లక్ష్యం స్పష్టంగా గుర్తింపు, అనుమానం ఉంటే ఆపరేషన్ వాయిదా
2. శత్రువు బలంగా ఉంటే వెనక్కి తగ్గుతారు
3. యాక్షన్ టీమ్ సేఫ్ ఎంట్రీ అండ్ సేఫ్ ఎగ్జిట్

ఆపరేషన్ సక్సెస్ అవుతుందన్న నమ్మకం వచ్చాకే రంగంలోకి టీమ్

సాధారణంగా మావోయిస్టులు గెరిల్లా వ్యూహ తంత్రంలో మూడు అంశాలను పక్కాగా పాటిస్తారు. తమ లక్ష్యం ఎవరో స్పష్టంగా గుర్తిస్తారు. ఏమాత్రం అనుమానం ఉన్నా ఆపరేషన్ వాయిదా వేసుకుంటారు. అలాగే.. శత్రువులు బలంగా ఉన్నారని అనుమానం వస్తే వెనక్కి తగ్గుతారు. లేదంటే ప్రొసీడ్ అవుతారు. ఇక.. యాక్షన్ టీమ్ సేఫ్ ఎంట్రీ అండ్ సేఫ్ ఎగ్జిట్ను బేరీజు వేసుకుంటారు. సురక్షితంగా వచ్చి.. ఆపరేషన్ పూర్తిచేసుకొని తిరిగి బలగాలకు చిక్కకుండా తమ స్థావరానికి తిరిగి వెళ్లే పరిస్థితులు ఉన్నాయా, లేవా అంచనా వేశాకే.. ముందుకెళ్తారు. ఈ మూడు అంశాలూ పూర్తిగా అధ్యయనం చేసుకొని రెక్కీ నిర్వహించిన తర్వాతే.. ఆపరేషన్ సక్సెస్ అవుతుందన్న నమ్మకం వచ్చిన తర్వాతే రంగంలోకి దిగుతారు.





# ముక్కలవుతున్న ముంబై.. హార్దిక్‌ను విమర్శిస్తూ నబీ పోస్ట్

ముంబై ఇండియన్స్లో 'కెప్టెన్సీ మార్పు' వివాదం ఇంకా సద్దుమణగలేదని తెలుస్తోంది. నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యను విమర్శిస్తూ రోహిత్ శర్మకు సపోర్ట్ చేసే గ్రూప్లో తాజాగా స్టార్ ఆల్రౌండర్ మహ్మద్ నబీ జాయిన్ అయ్యాడు. హార్దిక్ తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ నబీ ఇన్స్టాగ్రామ్లో స్టోరీ పోస్ట్ చేశాడు. అసలేం జరిగిదంటే.. ముల్లాన్పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ తొమ్మిది పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (78; 53 బంతుల్లో, 74, 36) అర్ధశతకంతో చెలరేగాడు. హర్షల్ పటేల్ మూడు వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. అశుతోష్ శర్మ (61; 28 బంతుల్లో, 24, 76), శశాంక్ సింగ్ (41; 25 బంతుల్లో, 24, 36) పోరాడారు. బుమ్రా మూడు వికెట్లతో మెరిశాడు. అయితే పంజాబ్ ఛేజింగ్లో మహ్మద్ నబీకి హార్దిక్ బంతి అందివ్వలేదు. ధారళంగా పరుగులు సమర్పించుకుంటున్న స్పిన్నర్ శ్రేయస్ గోపాల్, పేసర్ ఆకాశ్ మద్వాల్కు మాత్రం హార్దిక్ ఛాన్స్ ఇచ్చాడు. కానీ నబీకి ఒక్క ఓవర్ కూడా ఇవ్వలేదు. అయితే దీనిపై ఓ అఫ్గానిస్థాన్ క్రికెట్ అభిమాని ఇన్స్టాగ్రామ్లో హార్దిక్ను విమర్శిస్తూ పోస్ట్ చేశాడు. 'ముంబై ఇండియన్స్ కెప్టెన్ తీసుకున్న నిర్ణయం వింతగా అనిపించింది. అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. పంజాబ్ మ్యాచ్లో నబీ బౌలింగే చేయలేదు. అయితే నబీ గేమ్ ఛేంజర్. కీలక సమయంలో రెండు క్యాచ్లతో పాటు ఓ రనౌట్ చేశాడు' అని పోస్ట్ పెట్టాడు. దాన్ని నబీ తన ప్రొఫైల్లో షేర్ చేస్తూ స్టోరీ పెట్టడం గమనార్హం. నబీ పోస్ట్తో చర్చ మొదలైంది. ముంబై జట్టులో రోహిత్–హార్దిక్ గ్రూప్స్ ఉన్నాయని స్పష్టమవుతోందని నెటిజన్లు భావిస్తున్నారు. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ను కాదని హార్దిక్కు ముంబై కెప్టెన్సీ బాధ్యతలు అందించిన సంగతి తెలిసిందే.

## జడేజా హాఫ్ సెంచరీ

# ఆఖర్లో ధోనీ మెరుపులు





బ్యాటింగ్‌కు అనుకూలించని పిచ్ పై లక్నో సూపర్ జెయింట్స్ తో మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ ఓ మోస్తరు స్కోరు సాధించింది. లక్నోలో జరుగుతున్న ఈ పోరులో టాస్ గెలిచిన సూపర్ జెయింట్స్ బౌలింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్ చేపట్టిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీ సాధించడం, ఆఖర్లో ధోనీ మెరువులు మెరిపించడం సీఎస్కే ఇన్నింగ్స్ లో హైలైట్ గా నిలిచాయి. జడేజా 40 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ తో 57 పరుగులు చేయగా... చివర్లో బ్యాటింగ్ కు దిగిన ధోనీ కేవలం 9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 28 పరుగులతో అజేయంగా నిలిచాడు. మొయిన్ అలీ 20 బంతుల్లో 3 సిక్సులతో 30 పరుగులు చేశాడు. అంతకుముందు, ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ రచిన్ రవీంద్ర (0) డకౌట్ కాగా, మరో ఓపెనర్ అజింక్యా రహానే 36 పరుగులు చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో కృనాల్ పాండ్యా 2, మొహిసిన్ ఖాన్ 1, యశ్ ఠాకూర్ 1, రవి బిష్ణోయ్ 1, మార్కస్ స్టొయినిస్ 1 వికెట్ తీశారు.

## ఇంపాక్ట్ ప్లేయర్‌తో

# ఆల్ రౌండర్‌లకు తీవ్ర నష్టం

- భారత జట్టుకు మంచిది కాదు
- ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌కు తాను వ్యతిరేకమన్న భారత కెప్టెన్
- ఈ రూల్ భారత క్రికెట్‌లోని అగ్రశ్రేణి ఆల్‌రౌండర్ల ఆటను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది
- ఇది వాళ్లను వెనక్కి లాగడమేనని వ్యాఖ్య
- ఐపీఎల్ 2023 సీజన్ నుంచి అమలులోకి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్



ఇండియన్ ప్రీమియర్ లీగ్లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్కు తాను వ్యతిరేకమని భారత కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు. పంజాబ్తో మ్యాచ్కు ముందు క్లబ్ ప్రైరీ పోడ్కాస్ట్లో మాట్లాడిన ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్.. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం భారత క్రికెట్లో అగ్రశ్రేణి ఆల్రౌండర్ల ఆటను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నాడు. ఇది వాళ్లను వెనక్కి లాగడమేనని, భారత జట్టుకు మంచిది కాదన్నాడు.

**ఐపీఎల్ 2023 సీజన్ నుంచి అమలులోకి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్:** ఐపీఎల్ 2023లో బిగ్ బాష్ లీగ్ నుండి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ను తీసుకువచ్చారు. అంతకుముందు 2022లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా దేశీవాళి క్రికెట్లో ఈ నియమాన్ని పరీక్షించారు. 2023 నుండి ఐపీఎల్ జట్లు ఈ రూల్ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నాయి. మ్యాచ్ పరిస్థితులపై ఆధారపడి ఒక స్పెషలిస్ట్ బౌలర్ లేదా బ్యాటర్ను ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకునేందుకు ఈ రూల్ వెసులుబాటు కల్పిస్తుంది.

**అసలేంటి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్..?**

మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా జట్లు ఆట మధ్యలో ఒక ఆటగాడిని మార్చుకోవచ్చు. అంటే.. ఒక జట్టు బ్యాటింగ్ సమయంలో మంచి బ్యాటర్ను ఆడించవచ్చు. అలాగే అదే జట్టు బౌలింగ్ సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగిన ఆటగాడికి ప్రత్యామ్నాయంగా మంచి బౌలర్తో బౌలింగ్ చేయించుకునే వెసులుబాటు ఉంటుంది. ఇంపాక్ట్ ప్లేయర్ని కింది సందర్భాలలో ఎప్పుడైనా బరిలోకి దింపవచ్చు ఇన్నింగ్స్ ప్రారంభానికి ముందు,
ఒక ఓవర్ ముగిసిన తర్వాత ఒక ఓవర్ మధ్యలో ఒక బ్యాటర్ రిటైర్డ్ అయినప్పుడు

**ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ గురించి రోహిత్ శర్మ ఏమన్నాడంటే..!**

భారత క్రికెట్పై ఈ రూల్ ప్రభావం గురించి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ క్లబ్ ప్రైరీ పోడ్కాస్ట్లో మాట్లాడుతూ.. నేను ఇంపాక్ట్ ప్లేయర్కి పెద్ద అభిమానిని కాదు. సాధారణంగా క్రికెట్ను 11 మందితోనే ఆడతారు. 12 మందితో కాదు. ఈ రూల్ను ఆటలో వినోదం కోసం ప్రవేశపెట్టారు. అయితే దీనివల్ల శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ లాంటి నాణ్యమైన ఆల్రౌండర్లు బ్యాటింగ్కే పరిమితం అవుతున్నారు. ఇది వాళ్లను వెనక్కి లాగడమే. భారత జట్టుకూ మంచిది కాదు అని హిట్మ్యాన్ చెప్పాడు. అయితే, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్తో జట్లు ఆట ప్రారంభంలో పరిస్థితులను బాగా అర్థం చేసుకుంటే మాత్రం ఆటపై ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉందని భారత కెప్టెన్ పేర్కొన్నాడు.




# ఒలింపిక్ - పారాలింపిక్ గేమ్స్ పారిస్ 2024కు

## ఆసియా నుండి గ్లోబల్ టీమ్ టయోటా అథ్లెట్లు

పారిస్ 2024 ఒలింపిక్ మరియు పారాలింపిక్ గేమ్స్లో 11 మంది ఆసియా అథ్లెట్లు సెంటర్ స్టేజ్లోకి వెళ్లేందుకు టయోటా తన మద్దతుగా నిలుస్తుంది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ మరియు ఇంటర్నేషనల్ పారాలింపిక్ కమిటీతో ప్రపంచ భాగస్వామ్యంతో, టయోటా వారి 'డ్యూయల్ హీరోస్'తో హీరో ప్రాజెక్ట్ల ద్వారా సామాజిక మార్పును తీసుకురావడానికి తన మొట్టమొదటి కార్పొరేట్ చొరవ స్టార్ట్ యువర్ ఇంపాజిబుల్‌ను ప్రారంభించింది. బెంగళూరు, ఏప్రిల్ 2024 ఈరోజు, టయోటా మోటార్ కార్పొరేషన్ (టయోటా) స్టార్ట్ యువర్ ఇంపాజిబుల్ () గ్లోబల్ మార్కెటింగ్ ప్రచారం యొక్క తదుపరి అధ్యాయాన్ని ప్రారంభించింది, ఇది రాబోయే ఒలింపిక్ మరియు పారాలింపిక్ గేమ్స్ పారిస్ 2024 కోసం ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది. గ్లోబల్ ప్రచారం దాని శక్తిని ప్రదర్శిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్థానిక కమ్యూనిటీలు తమ క్రీడాకారులకు మద్దతుగా నిలిచాయి మరియు ఒంటరిగా ప్రయాణం చేయకూడదనే టయోటా యొక్క నమ్మకాన్ని నొక్కిచెప్పారు. ఆసియాలో, టొయోటా యొక్క మొట్టమొదటి గ్లోబల్ కార్పొరేట్ చొరవ అయిన స్టార్ట్ యువర్ ఇంపాజిబుల్‌లో భారతదేశం, ఇండోనేషియా, మలేషియా, నేపాల్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్ మరియు వియత్నాం నుండి 11 మంది అథ్లెట్లతో టయోటా భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ అథ్లెట్లు ఒలింపిక్ మరియు పారాలింపిక్ గేమ్స్ పారిస్ 2024లో పాల్గొనడానికి మరియు పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ 11 మంది అసాధారణమైన అథ్లెట్లు తమ క్రీడా ఆకాంక్షల దిశగా ముందుకు సాగుతున్నారు. **11 టీమ్ టయోటా ఆసియా అథ్లెట్ల వివరాలు ఇవి:** భారతదేశం: మురళీ శ్రీశంకర్, అథ్లెటిక్స్ ఇండోనేషియా: ని నెంగా విడియా సిహ్, పారా పవర్లిఫ్టింగ్ మలేషియా: అబ్దుల్ లతీఫ్ రోమ్లీ, లాంగ్ జంప్ – పారా అథ్లెటిక్స్ నేపాల్: నబితా శ్రేష్ఠ – టేబుల్ టెన్నిస్ పాకిస్థాన్: అర్షద్ నదీమ్ – అథ్లెటిక్స్ ఫిలిప్పీన్స్: కార్లోస్ యులో, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఫిలిప్పీన్స్: ఎర్నీ గావిలాన్, పారా స్విమ్మింగ్ సింగపూర్: తో వీ సూంగ్, పారా స్విమ్మింగ్ థాయిలాండ్: కున్వాలుట్ విటిడ్సర్న్, బ్యాడ్మింటన్ థాయ్లాండ్: పోంగ్సకోర్న్ పేయో, వీల్చైర్ రేసింగ్ – పారా అథ్లెటిక్స్ వియత్నాం: లీ వాన్ కాంగ్, పారా పవర్లిఫ్టింగ్. ప్రస్తుతం, 11 టీమ్ టయోటా ఆసియా అథ్లెట్లలో 8 మంది ఒలింపిక్ మరియు పారాలింపిక్ గేమ్స్ పారిస్ 2024కి అర్హత సాధించారు, ఇతర అర్హతలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా టయోటా మోటార్ ఆసియా సింగపూర్ వైస్ ప్రెసిడెంట్ ప్రెస్టన్ టాన్ మాట్లాడుతూ... టొయోటా మోటార్ ఆసియా తరవున, ఆసియా అంతటా అగ్రశ్రేణి అథ్లెట్లు తమ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు మరియు ఒలింపిక్ మరియు పారాలింపిక్ గేమ్స్ పారిస్ 2024కి వెళ్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఆసియాలోని ప్రతి గ్లోబల్ టీమ్ టయోటా అథ్లెట్ కూడా ఒక ట్రయల్బ్లేజర్ మాత్రమే కాదు, 'డ్యూయల్' కూడా. హీరో", ఇక్కడ వారు తమ సంఘంలో సానుకూల మార్పును పెంపొందించే హీరో ప్రాజెక్ట్ల ద్వారా సామాజిక కారణాలపై విజయం సాధిస్తారు. వారి సంబంధిత విభాగాలలో వారు ప్రదర్శించిన అలుపెరగని అంకితభావానికి మేము గర్విస్తున్నాము మరియు అంతర్జాతీయ వేదికపై వారికి ఉత్తమంగా ఉండాలని కోరుకుంటున్నాము, అని అన్నారు. మేము మొబిలిటీ కంపెనీగా మారే దిశగా కదులుతున్నప్పుడు, స్టార్ట్ యువర్ ఇంపాజిబుల్ చొరవ మరింత కలువుకొని, స్థిరమైన మరియు మొబైల్ సమాజాన్ని పెంపొందించడానికి టయోటా యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.




## ధోనీ తర్వాత ఆ ఘనత సాధించిన

# క్రికెటర్‌గా రోహిత్ శర్మ

- ఐపీఎల్‌లో 250 గేమ్స్ పూర్తి చేసుకున్న రోహిత్
- 256 మ్యాచ్‌లు ఆడిన ధోనీ
- నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ

టీమిండియా కెప్టెన్, ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ ఆటగాడు రోహిత్ శర్మ మరో ఘనతను సాధించాడు. ఐపీఎల్ లో ఈరోజు పంజాబ్ కింగ్స్ తో జరుగుతున్న మ్యాచ్ తో రోహిత్ 250 గేమ్స్ పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచ్ లు ఆడిన రెండో ప్లేయర్ గా రికార్డులకెక్కాడు.

ఈ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ తొలి స్థానంలో ఉన్నాడు. ధోనీ ఇప్పటి వరకు 256 మ్యాచ్ లు ఆడాడు. మూడో స్థానంలో దినేష్ కార్తీక్ (249 మ్యాచ్ లు), నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ (244) ఉన్నారు. ఐపీఎల్ లో ఇప్పటి వరకు 200 మ్యాచ్ లు ఆడిన వారు కేవలం 10 మంది మాత్రమే ఉన్నారు. వీరందరూ కూడా ఇండియన్ ప్లేయర్స్ మాత్రమే కావడం గమనార్హం.

ఓవర్సీస్ ప్లేయర్లలో వెస్టిండీస్ కు చెందిన కీరన్ పొలార్డ్ అగ్ర స్థానంలో ఉన్నాడు. పొలార్డ్ 189 మ్యాచ్ లు ఆడాడు. ఆ తర్వాతి స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన ఏబీ డీవిలియర్స్ (184) ఉన్నాడు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లో భారీ మార్పులు!



ఐపీఎల్ 2024 టైటిల్ హాట్ ఫేవరెట్గా బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. హ్యాట్రిక్పై కన్నేసింది. ఇప్పటివరకు వరుసగా రెండు మ్యాచ్లల్లో విజయదుందుభి మోగించిన ఈ జట్టు– నేడు కీలక గేమ్ ఆడబోతోంది. లక్నో సూపర్ జెయింట్స్తో తలపడబోతోంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు లక్నోలోని అటల్ బిహారీ వాజ్పేయి ఏక్నా స్టేడియంలో ఈ మ్యాచ్ షెడ్యూల్ అయింది. చివరి రెండు మ్యాచ్లల్లో కోల్కత నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ను ఓడించి దూకుడు మీద ఉంది చెన్నై సూపర్ కింగ్స్. మొత్తంగా ఆరు మ్యాచ్లల్లో నాలుగు విజయాలతో ఎనిమిది పాయింట్లను ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. అటు దీనికి భిన్నంగా ఉంది లక్నో సూపర్ జెయింట్స్ పరిస్థితి. తాను ఆడిన చివరి రెండు మ్యాచ్లల్లో ఓటములను చవి చూసింది. ఢిల్లీ కేపిటల్స్, కోల్కత నైట్ రైడర్స్ చేతిలో పరాజయాన్ని చవి చూసింది.

మొత్తంగా ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్లల్లో మూడింట్లో గెలిచింది. ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో అయిదో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కొన్ని మార్పులు– చేర్పులు చోటు చేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఓపెనర్ డెవాన్ కాన్వే గాయపడిన విషయం తెలిసిందే. అతని వేలికి ఫ్రాక్చర్ అయింది. ఐపీఎల్ సెకెండ్ హాఫ్ నాటికి అందుబాటులోకి వస్తాడని తొలుత అంచనాలు వెలువడ్డాయి గానీ అవి వాస్తవ రూపం దాల్చలేకపోయాయి. వేలి గాయం వల్ల ఐపీఎల్ 2024 సీజన్ మొత్తానికే దూరం అయ్యాడు డెవాన్ కాన్వే. ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదీ డాషింగ్ ఓపెనర్. గాయం వల్లే అతను జట్టుకు అందుబాటులోకి రాలేదు. మలి సగం మ్యాచ్కు వస్తాడని భావించినప్పటికీ అది సాధ్యపడట్లేదు. దీనితో డెవాన్ కాన్వే స్థానంలో మరో కొత్త ప్లేయర్ను తీసుకుంది.

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ. ఇంగ్లాండ్ పేస్ బౌలర్ రిచర్డ్ గ్లీసన్తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. 50 లక్షల రూపాయల బేస్ ప్రైస్తో అతన్ని టీమ్లోకి తీసుకున్నట్లు చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ వెల్లడించింది. 2022లో టీ20 ఇంటర్నేషనల్స్లో అడుగు పెట్టాడు రిచర్డ్ గ్లీసన్. ఎడ్జ్బాస్టన్లో భారత్పై ఆడిన తొలి మ్యాచ్లోనే అదరగొట్టాడు. తొలి ఎనిమిది బంతుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ వికెట్లను పడగొట్టాడు. ఐపీఎల్ ఆడటం అతనికి ఇదే తొలిసారి. అంతకుముందు– బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్, బిగ్ బాష్ లీగ్, సౌతాఫ్రికా 20, ఐఎల్టీ 20ల్లో ఆడిన అనుభవం రిచర్డ్కు ఉంది.



# ఇదో అద్భుతమైన మ్యాచ్

## అషుతోష్ శర్మపై హార్దిక్ పాండ్యా ప్రశంసలు

పంజాబ్ కింగ్స్ యువ బ్యాటర్ అషుతోష్ శర్మపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. అసాధారణ బ్యాటింగ్తో ఆకట్టుకున్నాడని, ప్రతీ బంతిని చక్కగా హిట్ చేసి తమని భయపెట్టాడని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్తో గురువారం జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 9 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. హోరాహోరీ మ్యాచ్లో గెలవడం సంతోషంగా ఉందన్నాడు. 'ఇదో అద్భుతమైన మ్యాచ్. అందరూ ఉత్కంఠకు గురయ్యారు. ఈ మ్యాచ్కు ముందే చెప్పా. ఈ గేమ్ ప్రతీ ఒక్కరి సత్తాకు పరీక్షగా నిలుస్తుందని, ఐపీఎల్లో మ్యాచ్ ఎప్పుడూ ఎలా టర్న్ అవుతుందో చెప్పలేం. మ్యాచ్ ముగిసేవరకు అప్రమత్తంగానే ఉండాలి. అషుతోష్ శర్మ బ్యాటింగ్ అసాధారణం. అలాంటి పరిస్థితుల్లో వచ్చి జట్టును విజయం దిశగా నడిపించడం అద్భుతం. అతను ప్రతీ బంతిని మిడిల్లో హిట్ చేశాడు. భవిష్యత్తు నేపథ్యంలో అతని ప్రదర్శన చాలా సంతోషాన్నిచ్చింది. టైమ్ ఔట్లో మేం ఒకటే మాట్లాడుకున్నాం. చివరి వరకు అప్రమత్తంగా ఉండాలనుకున్నాం. కొన్ని ఓవర్లలో ధారళంగా పరుగులిచ్చాం. ఏది ఏమైనప్పటికీ విజయం విజయమే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(53 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్లతో 78) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగగా.. రోహిత్ శర్మ(25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్లతో 36), తిలక్ వర్మ(17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్లతో 33 నాటౌట్) మెరువులు మెరిపించారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు, సామ్ కరణ్ రెండు వికెట్లు తీయగా.. కగిసో రబడా ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పంజాబ్ కింగ్స్ 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. అషుతోష్ శర్మ(28 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్లతో 61) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. శశాంక్ సింగ్(25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్లతో 41) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(3/21), గెరాల్డ్ కోయిట్జీ(3/32) మూడేసి వికెట్లు తీయగా..ఆకాశ్ మధ్వాల్, శ్రేయస్ గోపాల్, హార్దిక్ పాండ్యా తలో వికెట్ తీసారు. 111 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి ముంగిట నిలిచిన పంజాబ్ ఇన్నింగ్స్ను అషుతోష్ శర్మ అసాధారణ బ్యాటింగ్తో లక్ష్యానికి చేరువగా తీసుకొచ్చాడు. కానీ కోయిట్జీ బౌలింగ్లో అతను ఔటవ్వడంతో పంజాబ్కు ఓటమి తప్పలేదు.





# షాబాజ్ అహ్మాద్‌పై వేటు?

ఐపీఎల్–2024 సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ అదరగొడుతోంది. చరిత్ర సృష్టించడం సర్వసాధారణం అన్నట్లుగా చెలరేగుతోంది. 277, 287 రికార్డు పరుగులు సాధించి ప్రత్యర్థి జట్లకు ప్రమాదకర హెచ్చరికలు జారీచేస్తోంది. టైటిల్యే లక్ష్యంగా విజయాలతో దూసుకెళ్తోంది. ఈ సీజన్లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్లు ఆడిన హైదరాబాద్ నాలుగు విజయాలతో టాప్–4లో నిలిచింది. హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్న సన్రైజర్స్ మరో ఆసక్తికర సమరానికి సిద్ధమైంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్తో తలపడనుంది. బలాబలాలు పరంగా ఢిల్లీ కంటే హైదరాబాద్ జట్టే ఫేవరేట్గా ఉంది. కానీ సొంతమైదానంలో ఢిల్లీ జట్టును తక్కువగా అంచనా వేయలేని పరిస్థితి. ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక గెలవాల్సిన స్థితిలో తిరిగి గెలువు బాట పట్టింది. అంతేగాక ఈ సీజన్లో ఢిల్లీ తొలిసారి హోమ్ గ్రౌండ్లో ఆడనుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ మ్యాచ్లో పక్కా ప్రణాళికతో బరిలోకి దిగాలని సన్రైజర్స్ భావిస్తోంది. జట్టు కూర్పుపై ప్రత్యేక దృష్టిసారిస్తోంది. సీజన్ ఆరంభంలో అలరించి తర్వాత పేవల ప్రదర్శన చేస్తున్న షాబాజ్ అహ్మద్ను పక్కనపెట్టాలని భావిస్తోంది. అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్కు అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఎడమచేతి బ్యాటర్లకు షాబాజ్ కంటే సుందర్ మెరుగ్గా బౌలింగ్ చేయగలడనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోనుంది.

**హిస్టరీలో హోరాహోరీ:** ఇప్పటివరకు హైదరాబాద్, ఢిల్లీ 23 మ్యాచ్లో తలపడ్డాయి. కాగా, ఇరు జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఎస్ఆర్హెచ్ 12 సార్లు, ఢిల్లీ 11 సార్లు విజయం సాధించాయి. అయితే గత మూడు మ్యాచ్లో సన్రైజర్స్పై ఢిల్లీదే పైచేయి. 2022లో జరిగిన ఒక్క మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ నెగ్గగా, గత సీజన్లో చెరో మ్యాచ్ గెలిచాయి. సన్రైజర్స్ హైదరాబాద్ తుదిజట్టు (అంచనా): ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), జయదేవ్ ఉనద్కత్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్ ఇంపాక్ట్ ప్లేయర్: మయాంక్ మార్కండే.

# సూర్య సినిమా

## మనమే టీజర్ విడుదల



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ ల్యాండ్మార్క్ 35వ చిత్రం 'మనమే'. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై టిజి విశ్వప్రసాద్ అద్భుతంగా నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్, ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఈ చిత్రం టీజర్తో ముందుకు వచ్చారు, ఇది 'మనమే' మెస్మరైజ్ చేసే ప్రపంచంలోకి ఒక స్నీక్ పీక్. ఇది పరస్పరం భిన్నమైన మనస్తత్వం ఉన్న ఇద్దరు వ్యక్తులు, వారి జర్నీలో ఊహించని అతిథి కథ. శర్వానంద్ హీరో పాత్రలో అమాయకంగా కనిపిస్తు న్నారు కానీ కనిపిస్తున్నంత ఇన్నోసెంట్ కాదు. అతను జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి ఇష్టపడే ప్లేబాయ్. కృతి శెట్టి బాధ్యతాయుత అమ్మాయిగా కనిపించింది. పిల్లాడి పాత్రలో విక్రమ్ ఆదిత్య ఎంట్రీతో వారి జీవితాలు తలకిందులౌతాయి. పిల్లాడి రాక వారిని గందరగోళానికి గురి చేస్తుంది. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య న్యూ ఏజ్ కథతో వచ్చి హ్యూమరస్గా ప్రజెంట్ చేశారు. మూడు పాత్రల మధ్య రిలేషన్ని బయటపెట్టకుండా టీజర్ను స్మార్ట్గా కట్ చేశాడు. త్వరలో విడుదల కానున్న థియేట్రికల్ ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూసేలా చేశాడు. మూడు పాత్రలు అందంగా వ్రాయబడ్డాయి. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, ఒక పిల్లవాడి యొక్క సాధారణ మనస్తత్వాలను అద్భుతంగా చూపించారు. శర్వానంద్ ఉబెర్ కూల్గా కనిపించాడు. తన పాత్రలో ఆదరగొట్టారు. కృతిశెట్టి అందంగా ఉంది. తన పాత్రలో ఒదిగిపోయింది. కిడ్ విక్రమ్ ఆదిత్య అందరినీ ఆకట్టుకున్నాడు.

## భజే వాయు వేగం టీజర్



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న సినిమా భజే వాయు వేగం. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు.

ఇవాళ భజే వాయు వేగం సినిమా టీజర్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ సినిమా టీజర్ ను రేపు మధ్యాహ్నం 2.25 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ సినిమా నుంచి రీసెంట్ గా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. దాంతో టీజర్ కూడా బాగుంటుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. భజే వాయు వేగం సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. థియేట్రికల్ రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.

## రుస్లాన్ ఎక్స్ట్రార్డినరీ



### రుస్లాన్ ఎక్స్ట్రార్డినరీ మూవీ చాలా అద్భుతంగా వుంటుంది

బాలీవుడ్ యంగ్ ట్యాలెంటెడ్ ఆయుష్ శర్మ హీరోగా నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షనర్ 'రుస్లాన్'. కరణ్ బి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. సుశ్రీ మిశ్రా హీరోయిన్. ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కె.కె. రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 26న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్ ని నిర్వహించింది. ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్ లో ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. శివకి కథపై చాలా పాషన్ వుంది. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అవుతుందో చెప్పలేకపో తున్నాను. అంత అద్భుతంగా వుంటుంది. ఈ టీజర్ చాలా సార్లు చూశాను. చూసిన ప్రతిసారి కొత్త కోణం కనిపి స్తోంది. సల్మాన్ ఖాన్గారితో సినిమా జరుగుతున్నవుడు ఆయుష్ డైరెక్షన్ డిపార్ట్మెంట్ లో పని చేసేవారు. తనని చూసినప్పుడే హీరోలా కనిపించారు. ఇందులో ఎక్స్ట్రార్డినరీగా చేశాడు.

## తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా న్యూ మూవీ అనౌన్స్మెంట్



ఇప్పటికే పలు చిత్రాలలో తన నటనా నైపుణ్యాన్ని నిరూపించుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరో ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్లో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఈ చిత్రంలో ఈషా రెబ్బా కథానాయికగా నటిస్తుంది. సంజీవ్ ఎఆర్ దర్శకత్వం వహిస్తుండగా, సృజన్ యరబోలు, వివేక్ కృష్ణని, సాధిక్, ఆదిత్య పిట్టీ కలిసి ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ను మేకర్స్ అధి కారికంగా అనౌన్స్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాం తాల్లో జరుగుతున్న ఈ సినిమా మొదటి షూటింగ్ షెడ్యూల్లో ప్రధాన తారాగ ణం పాల్గొంటోంది. హీరోయిన్ ఈషా రెబ్బా పుట్టినరోజును సెట్స్లో చిత్ర బృందం సెలబ్రేట్ చేసుకుంది. యూనిట్ విడుదల చేసిన స్టిల్లో తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా రూరల్ గెటప్లలో ఆకట్టుకున్నారు. తరుణ్ ఫార్మల్ డ్రెస్లో డీసెంట్గా కనిపిస్తుండగా, ఈషా సంప్రదాయ చీరను ధరించింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

## 'మ్యాడ్'కి సీక్వెల్గా మ్యాడ్ స్క్వేర్ను ప్రకటించిన సితార ఎంటర్టైన్మెంట్స్

యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ ఎప్పుడూ ముందుంటుంది. ఎందరో యువ దర్శకులతో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ, వరుస విజయాలను ఖాతాలో వేసుకుంటోంది. 'డీజే టిల్లు', 'మ్యాడ్', 'జెర్సీ', 'టిల్లు స్క్వేర్' వంటి అద్భుతమైన చిత్రాలను దీనికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. యువ నటీనటులు, సాంకేతిక నిపుణులతో సితార ఎంటర్టైన్మెంట్స్ రూపొందించిన 'మ్యాడ్' చిత్రం 2023 అక్టోబరులో విడుదలై ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఆ బ్లాక్బస్టర్ చిత్రానికి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ని రూపొందిస్తున్నారు. 'మ్యాడ్'తో రచయిత-దర్శకుడిగా పరిచయమైన కళ్యాణ్



శంకర్, సితార సంస్థ నిర్మించిన మరో భారీ బ్లాక్బస్టర్ మూవీ 'టిల్ స్క్వేర్'కి రచయితలలో ఒకరిగా పనిచేశారు. ఇప్పుడు, ఆయన తన విజయవంతమైన చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్'తో రాబోతున్నారు. 'మ్యాడ్'లో నటించి మెప్పించిన యువ కథానాయకులు నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ల త్రయం ఈ సీక్వెల్ కోసం మళ్ళీ రంగంలోకి దిగారు. కథానాయికల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. మ్యాడ్ ఎంతలా నవ్వులు పంచిందో, దానికి రెట్టింపు వినోదం సీక్వెల్ ద్వారా అందించబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. 'మ్యాడ్ నెస్' ఇంకా పూర్తి కాలేదు అని తెలిపిన మేకర్స్.. ఈసారి 'మ్యాడ్ నెస్' రెట్టింపు ఉంటుందని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే, ఈసారి కథానాయికల త్రయం చేసే అల్లరి.. థియేటర్లలో నవ్వుల సునామీ సృష్టించనుందని అర్థమవుతోంది.

## పొట్టెల్ టీజర్ అద్భుతం-సందీప్ రెడ్డి వంగా



బ్లాక్ బస్టర్ మేకర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేసిన యువ చంద్ర కృష్ణ, సాహిత్ మోత్ఖూరి, నిసా ఎంటర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ పొట్టెల్ చిత్ర టీజర్. దర్శకుడు సాహిత్ మోత్ఖూరి తన మూడవ ప్రాజెక్ట్ పొట్టెల్ లో యువ చంద్ర కృష్ణ ప్రధాన పాత్రలో అనన్య నాగెళ్ల మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. నిసా ఎంటర్టైన్మెంట్స్ పై నిశాంక్ రెడ్డి కుడితి మరియు ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్పై సురేష్ కుమార్ సడిగే నిర్మించిన ఈ చిత్రం ఆకర్షణీయమైన పోస్టర్ లు మరియు చార్ట్బస్టర్ పాటలతో తగినంత బజ్ని సృష్టించింది. సినిమా టీజర్ ని విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా టీజర్ ను విడుదల చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. సాహిత్ తో నాలుగేళ్ళుగా పరిచయం. ఈ కథ ఫోన్ లో చెప్పాడు. మొదటి రోజు నుంచి చాలా కాన్ఫిడెంట్గా వున్నాడు. పొట్టెల్ టీజర్ చూస్తున్నవుడు.. ఇలాంటి కంటెంట్ మలయాళం సినిమాలో ఎక్కువగా చూస్తుంటాం. తెలుగులో ఇలాంటి సినిమాలు రావట్లేదని అనుకుంటాం. ఇలాంటి సినిమాలు చాలా తక్కువ వస్తుంటాయి. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకుంటున్నాను. చిన్న, రూరల్ సినిమాలని ప్రోత్సహించండి. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్. యువ చంద్ర కృష్ణ, అజయ్, జీవన్, నోయల్, ప్రియాంక, అనన్య అందరికీ ఆల్ ది బెస్ట్. సాహిత్ ఇది రెండో సినిమా. తన మొదటి సినిమా బంధం రేగడ్ నాకు చాలా ఇష్టం.. పొట్టెల్ టీజర్ చూసినప్పుడు తన అనుకున్న కథ తెరపైకి అద్భుతంగా తీసుకొచ్చారని అనిపించింది. అజయ్గారి లుక్ టెర్రిఫిక్ గా వుంది. టీజర్ అందరినీ టీజ్ చేసిందని భావిస్తున్నాను. ఈ సినిమాని మొదటి రోజు చూడాలని ఎదురుచూస్తున్నాను. ఇది మీ అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు.

## లక్ష్మీ కటాక్షం ట్రైలర్

మహతి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ నుండి యు. శ్రీనివాసుల రెడ్డి, బి. నాగేశ్వర రెడ్డి, వహీద్ షేక్, కే. వురుషోత్తం రెడ్డి నిర్మించిన లక్ష్మీ కటాక్షం ట్రైలర్ విడుదల అయ్యింది. ఓపెనింగ్ లోనే ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎలక్షన్స్ డేట్ నే సినిమాలో ఎలక్షన్ డేట్ లాగా



అనౌన్స్ చేశారు, ప్రముఖ నటుడు డైలాగ్ కింగ్ సాయి కుమార్ తన పాతికేళ్ళ పొలిటికల్ కెరీర్ ను నిలబెట్టుకోవడం కోసం ఈ ఎలక్షన్ ను చాలా ప్రెస్టేజ్ గా తీసుకుంటాడు, మరో పక్క పోలీస్ ఆఫీసర్ ఎలాగైనా ఈ ఎలక్షన్ లో ఒక్క రూపాయి కూడా పంచకుండా చూసుకుంటూ ఉంటాడు. ఇప్పుడు ఆ పోలీస్ బందోబస్త్ నుండి, తక్కువ టైంలో 100 కోట్లని, రెండు లక్షల మంది ఓటర్లకు, ఓటుకు 5000 చొప్పున ఎలా పంచుతారు అనే నేపథ్యంలో సినిమా కథ ఉండబోతున్నట్టు ట్రైలర్లో తెలుస్తుంది, కామెడీ తో పాటు హూకింగ్ డ్రామా కూడా ఉంది ఈ ట్రైలర్ లో. ఒక పక్క సాయి కుమార్ కి ఎలక్షన్ ఫండ్ రావడం ఒక ఛాలెంజ్ అయితే, ఇంకో పక్క లాస్ట్ మినిట్ లో వచ్చిన ఫండ్ ఎలా పంచాలి అనేది ఇంకో ఛాలెంజ్, ఈ తరుణంలో చిరాకు పడి అన్ని దారులు మూసుకున్న సాయి కుమార్ లక్ష్మీ దేవిని ఎలక్షన్ ఫండ్ కటాక్షించమని డిమాండ్ చేస్తారు, లక్ష్మి దేవి ప్రత్యేక్షమవుతారు, ఇలాంటి విభిన్నమైన కథాంశాలతో సాగే ఈ లక్ష్మీ కటాక్షం త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకుని వస్తున్నారు.

## మే3న బాక్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

అత్యంత విజయవంతమైన హారర్ కామెడీ సిరీస్ అరణ్మనై నుంచి నాల్గవ చిత్రం అరణ్మనై 4 తెలుగులో 'బాక్' పేరుతో వస్తోంది. సుందర్ సి దర్శకత్వంతో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, రాశి ఖన్నా హీరోయిన్స్. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న



విడుదల చేయడానికి తొలుత సన్నాహాలు చేశారు మేకర్స్. అయితే ఎండల తీవ్రత అధికంగా వుండటం వలన విడుదల తేదిని వాయిదా వేస్తూ కొత్త తేదిని తెలియజేశారు. మే 3న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు మేకర్స్. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన 'పంచుకో' పాట అద్భుతమైన రెస్పాన్స్తో చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. త్వరలోనే ట్రైలర్ని విడుదల చేసి తెలుగు ప్రమోషన్స్ని దూకుడుగా చేయబోతున్నారు మేకర్స్. అవ్నీ సినిమాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై ఖుష్బు సుందర్, అరుణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఈ చిత్రానికి కృష్ణమూర్తి డీవోపీగా పని చేస్తుండగా, ఎడిటింగ్ను ఫెన్నీ ఆలివర్ పర్యవేక్షిస్తున్నారు. గురురాజ్ ఆర్ట్ డైరెక్టర్.

## బేబీ ఇప్పుడు బ్యూటీ

2023 లో వచ్చిన సూపర్ హిట్ సినిమాల్లో బేబీ ఒకటి. ఎటువంటి అంచనాలు లేకుండా చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయం సాధించింది సినిమాలో నటించిన అందరూ ఆర్టిస్ట్ టెక్నీషియన్స్కు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఈ సినిమా నిర్మాణంలో ప్రముఖ దర్శకుడు మారుతి కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు మారుతి నుంచి బేబీలాంటి మరో సినిమా వస్తోంది. దీనికి బ్యూటీ అనే చక్కటి టైటిల్ ఫిక్స్ చేశారు. సుబ్రహ్మణ్యం



ఆర్.వీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్తో కలిసి మారుతి టీమ్ నిర్మిస్తోంది. ఏ. విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈనెల 22న ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. అప్పుడే టైటిల్ని కూడా అధికారికంగా ప్రకటిస్తారు. బేబీలో సినిమాలో దాదావు అంతా కొత్త వారే కనిపించారు. అయితే అందులో కల్ట్ పాయింట్ పట్టుకొన్నారు. అది యూత్కి బాగా నచ్చింది.

## టోని కిక్, సునీత మారస్యార్ కాంబోలో నూతన చిత్రం

టోని కిక్, సునీత మారస్యార్ హీరో హీరోయిన్లుగా 3 లేబుల్స్ బ్యానర్పై కొత్త చిత్రం హైదరాబాద్లోని ఫిల్మ్ నగర్ సన్నిధానంలో లాంఛనంగా ప్రారంభమైంది. బుల్లెట్ బండి లక్ష్మణ్ దర్శకత్వంలో గిరీష్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ రచయిత చిన్నికృష్ణ క్లాప్ కొట్టగా, ఏఐ ఫ్లెక్స్ ప్రదీప్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రైటర్ వెలిగొండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా... చిన్నికృష్ణ మాట్లాడుతూ ఏ 3 లేబుల్స్ బ్యానర్పై ప్రదీప్, గిరీష్గారు కలిసి సినిమాను నిర్మిస్తుండటం ఆనం దంగా ఉంది. బుల్లెట్ బండి లక్ష్మణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కథలోని అరవై సీన్స్ ను నేను విన్నాను. రామ్, లక్ష్మణ్ కలిసి చేసిన ఆల్బమ్స్ సౌతిండియాలోనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. వారి ఆల్బమ్ లోని అల్లా హే అల్లా అనే పాటను కథగా మార్చి సినిమా తీస్తున్నారు. ఈ సినిమా తర్వాత బుల్లెట్ బండి లక్ష్మణ్ టాప్ మోస్ట్ డైరెక్టర్ గా నిలబడతారు. ఈ మూవీ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. టీమ్ను అందరూ ఆశీర్వదిం చాలని కోరుకుంటున్నా న్నా అన్నారు.



## జితేందర్ రెడ్డి నుండి లిరికల్ సాంగ్

ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి గారు నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో



దర్శకుడుగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి. 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు గ్లింప్స్ సినిమా పైన అంచనాలను పెంచేసాయి. రీసెంట్ గానే విడుదల అయిన అ ఆ ఇ ఈ ఉ ఊ సాంగ్ మంచి ప్రేక్షక ఆదరణ పొందింది, ముఖ్యంగా యువతకి ఆ పాట బాగా నచ్చింది. ఆ సాంగ్ కాలేజీ బ్యాక్ డ్రాప్ కాగా ఇప్పుడు విడుదలైన ఈ లచ్చిమక్క సాంగ్ పెళ్లి బ్యాక్ డ్రాప్ లో ఉంది. ఈ పాటకి గోపి సుందర్ మ్యూజిక్ అందించగా రాంబాబు గోసాల లిరిక్స్ రాశారు మరియు మంగ్లీ ఈ పాటని చాలా బాగా పాడారు. జితేందర్ రెడ్డి ఇంట్లో జరిగే పెళ్ళిలో సరదాగా సాగే ఒక పాటలా ఉంది. 1980' లో లొకేషన్స్ అన్ని కూడా చాలా నాచ్యురల్ గా ఉన్నాయి. ఈ పాత ద్వార కథలో ట్విస్టులు ఉన్నట్టు అర్థమవుతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.